


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 13 ఆగస్టు 2025 పేజీలు 11


### నల్గొండ ఎక్స్ రోడ్ - ఓవైసీ జంక్షన్ ఫ్లైఓవర్ పనులు

# త్వరగా పూర్తి చేయండి

## అధికారులకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశం



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): కనెక్టివిటీ నీ పెంచడం, ట్రాఫిక్ ఇబ్బందులను దూరం చేసేందుకు ఉద్దేశించిన నల్గొండ ఎక్స్ రోడ్ నుండీ ఓవైసీ జంక్షన్ వరకూ నిర్మిస్తున్న స్టీల్ ఫ్లైఓవర్ పనుల్లో వేగం పెంచి సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అదుబాటులోకి తీసుకురావాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఉదయం కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మలక్‌పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బాలాలా, చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న లతో కలిసి నల్గొండ ఎక్స్ రోడ్ నుంచి ఓవైసీ జంక్షన్ వరకు నిర్మాణంలో ఉన్న 2.58 కిలోమీటర్ల నాలుగు లైన్ల బైడైరెక్షనల్ ఫ్లైఓవర్‌ను నిర్మాణ పనుల పురోగతిని క్షేత స్థాయిలో పరిశీలించారు.ఈ ప్రాజెక్టు స్ట్రాటజిక్ రోడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (%SRDP%)లో భాగంగా చేపట్టారు. చంచల్‌గూడ ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్ నుంచి సైదాబాద్, ఐఎస్ సదన్ మీదుగా యాదగిరి థియేటర్ వరకు సాగనున్న ఈ ఫ్లైఓవర్ ?620 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు.నగరంలోని రద్దీగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు, ట్రాఫిక్ రహిత రవాణా మార్గాన్ని అందించేందుకు ఇది కీలకంగా మారనుంది.పరిశీలన సందర్భంగా కమిషనర్ పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రాజెక్ట్ ఇంజనీర్లు 2026 మార్చిలోగా పనులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా కమిషనర్, ఎమ్మెల్యే లకు తెలిపారు.భూ సేకరణ పెండింగ్ సమస్యల్ని టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మిగతా 3లో

## సోనియా గాంధీతో అజారుద్దీన్ భేటీ



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : టిపిసిసి ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ మహమ్మద్ అజారుద్దీన్ మంగళవారం ఢిల్లీలో ఏఐసిసి సీనియర్ నేత, రాజ్యసభ సభ్యురాలు సోనియాగాంధీతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరును ఆయన సోనియాగాంధీకి వివరించారు. అనంతరం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బంపర్ మెజారిటీతో గెలిచేందుకు చేస్తున్న ప్రణాళికలను వివరించారు. అనంతరం అజారుద్దీన్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో రాబోయే ఉప ఎన్నికల్లో ఎవరికి సందేహం అవసరం లేదని టికెట్ ను అధిష్టానం తనకే కేటాయిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలతో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో అభివృద్ధి పనులు చేస్తున్నదని, కాలనీవాసులకు బస్తీ వాసులకు ఉన్న సమస్యలను ఇప్పటికే గుర్తించి అధికారులకు చర్చించి నిధులు మంజూరు చేయించి పనులు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. గత పది సంవత్సరాలుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని కాలనీలు బస్తీలు అభివృద్ధిలో వెనక పడ్డాయని నియోజకవర్గంలో ఎవరిని అడిగినా చెప్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గం లో వందలాది సిసి రోడ్డు, మురుగునీటి కాలువలు, వరద నీటి కాలువలు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రజలు అభివృద్ధికి పట్టం కడతారని అన్నారు.

### గచ్చిబౌలిలో రూ.5 కోట్ల 42 లక్షల రూపాయలతో

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు...

## కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే గాంధీ




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో కలిసి మంగళవారం రూ.5 కోట్ల 42 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు.గుల్మోహర్ పార్క్ కాలనీలో రూ.1 కోటి 23 లక్షలతో సీసీ రోడ్లు,లక్ష్మి విహార్ ఫేజ్ 1 కాలనీ లో రూ. 85.00 లక్షలతో సీసీ రోడ్లు,నల్లగండ్ల హుడా కాలనీ లో రూ.58.00 లక్షలతో సీసీ రోడ్లు స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ లైన్, గోపనపల్లి మంజీర డైమండ్ హైట్ లో రూ.75.00 లక్షలతో సీసీ రోడ్లు, టీఎన్జీవోస్ కాలనీలో రూ.40.00 లక్షలతో సీసీ రోడ్లు, నానక్ రామ్ గుడాలో రూ.35.00 లక్షలతో స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ ,ఖాజాగూడ లో రూ.12.00 లక్షలతో సీసీ రోడ్లు,రాయదుర్గం లో రూ.1 కోటి 14 లక్షలతో స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపనలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ .. మిగతా 4లో

### గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను

# వేగవంతంచేసి పూర్తి చేయాలి

## -రాష్ట్ర రవాణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరి వికాస్ రాజ్...



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోల్కొండ కోటలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కార్యక్రమ ఏర్పాట్లను వేగవంతంగా చేపట్టి పనులు పూర్తి చేయాలని,విద్యుత్,తాగునీరు ఇతర సదుపాయాలు ఎంతో భేష్‌గా ఉండాలని, ప్రొటోకాల్‌ను తప్పకుండా పాటించాలని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరి వికాస్ రాజ్ ఆదేశించారు. మిగతా 3లో

# గవర్నమెంట్ ఫార్మాసి ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగాస్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు , రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్, కోశాధికారి యాదయ్య, గౌరవ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ఉదయ్ ప్రసాద్, లావణ్య, పద్మజ,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీహరి లు మాట్లాడుతూ ..ప్రతీ పీ. హెచ్.సీ లో ముగ్గురు ఫార్మసీ ఆఫీసర్స్ ని నియమించాలి,ఇన్ సర్వీస్ ఫార్మసీ ఆఫీసర్ ల కు వారి విద్యార్హతల ఆధారంగా డైటీసీయన్, డ్రగ్స్ ఇన్స్పెక్టర్, డ్రగ్స్ అనాలస్ట్ పోస్ట్ లలో ప్రాధాన్యత కల్పించాలి ,అన్ని టీచింగ్ హాస్పిటల్స్ లలో క్లినికల్ ఫార్మసీ డిపార్ట్మెంట్ లను నెలకొల్పి ఫార్మ్.డి, యం. ఫార్మ్, బి. ఫార్మ్ చేసిన వారిని నియమించాలి , నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా విధులు నిర్వహిస్తున్న కాంటాక్ట్ ఫార్మసీ ఆఫీసర్స్ వేతనాలు రాష్ట్ర అధికారులు వెంటనే స్పందించి బేసిక్ పే, డి ఏ, హెచ్ ఆర్ ఏ ఇవ్వాలని కోరారు.హైదరాబాద్ జిల్లా నూతన కమిటీ అధ్యక్షులు ఎ. వి.శ్రీహరిజనరల్ సెక్రటరీ యస్. ఆనంద్ కుమార్,కోశాధికారి పి.జంగయ్య,ఉపాధ్యక్షులు.నర్సింహా రెడ్డి, కళ్యాణ్ నాయక్,భాగ్య రేఖ, శ్రీదేవి,జాయింట్ సెక్రటరీ లు కాంత కుమారి, ఎలిజ బెత్, కరుణాకర్, ఉమాదేవి,ఆర్గనై జింగ్ సెక్రెటరీ రవి కుమార్ఉమెన్స్ వింగ్ సెక్రటరీ రాధికఇ. సి. మెంబెర్ లు ధీర్, గ్లోరీ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, కన్యాకుమారి, అంజలి, హైమావతి, వెంకటమ్మ, సునీత, అలేఖ్య, భాను ప్రియ, గోదావరి, మిగితా ఫార్మసీ ఆఫీసర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 10 వేల మహిళలతో దేశంలోనే అతిపెద్ద ఆన్‌లైన్ పట్టభద్రుల వేడుక హునర్ ఆన్‌లైన్ కోర్సులు

హైదరాబాద్ , మేజర్ న్యూస్: ఫ్యాషన్, ఫుడ్ బ్యూటీ రంగాల్లో హునర్ అందించిన వివిధ నైపుణ్యాధారిత కోర్సుల నుండి విద్యార్థులు పట్టభద్రులయ్యారు. ఈ ఘనమైన వేడుకకు సీనియర్ ఫ్యాషన్ డిజైనర్ హునర్ మెంటార్ నితా లుల్లా, నటిని, వ్యాపారవేత్తను, అలాగే హునర్ ఆన్‌లైన్ కోర్సుల ఇన్వెస్టర్ భాగస్వామి అయిన శిల్పా శెట్టి కుంద్రా మద్దతు తెలిపారు. హునర్ కమ్యూనిటీలో మూడు మిలియన్లకు పైగా మహిళలు ఉన్నారు. వీరిలో 30% మంది ఆర్థికంగా స్వావలంబన సాధించి, నెలకు రూ.50 వేల కంటే ఎక్కువ సంపాదిస్తున్నారు. మహిళలకు కొత్త నైపుణ్యాలు నేర్పి, ఆర్థిక స్వాతంత్ర్యం కలిగించడం లక్ష్యంగా పనిచేస్తున్న స్కిల్-టెక్ ప్లాట్‌ఫామ్ అయిన హునర్ ఆన్‌లైన్ కోర్సులు, దేశంలోని 28 రాష్ట్రాల నుండి 10వేలు పై చిలుకు హునర్ విద్యార్థుల కోసం దేశంలోనే అతిపెద్ద వర్చువల్ పట్టభద్రుల వేడుకను నిర్వహించింది. భారతీయ గృహిణులు, యువతులు, వర్కింగ్ మహిళల ప్రతిభకు సర్టిఫికేట్ రూపంలో గుర్తింపు లభించిన ఈ వేడుక ఆనందంగా జరుపుకున్నారు. దేశవ్యాప్తంగా 19, వేల మంది ఈ వేడుకను ఆన్‌లైన్‌లో వీక్షించారు. వేల సంఖ్యలో కామెంట్లు, లైకుల ద్వారా ప్రేక్షకులు తమ అభినందనలు తెలియజేశారు. పట్టభద్రుల విజయంతో ప్రేరణ పొందిన అనేక మహిళలు హునర్ ద్వారా నేర్చుకునే ప్రయాణాన్ని మొదలుపెట్టారు. తన సందేశంలో శిల్పా ఇలా అన్నారు: “నా 10వేల మంది విద్యార్థులందరికీ




హృదయపూర్వక అభినందనలు. మీరు మీ ప్రతిభను సర్టిఫైడ్ నైపుణ్యంగా మార్చుకొని దేశవ్యాప్త గుర్తింపు పొందారు.” శిల్పా, విద్యార్థుల కోసం స్కాలర్‌షిప్‌లు స్టార్ట్-అప్ నిధులను కూడా ప్రకటించారు. హునర్ ఆన్‌లైన్ కోర్సుల వ్యవస్థాపకురాలు సి ఈ ఓ నిష్ఠా యోగేష్ అన్నారు: విద్యార్థులతో దేశంలోనే అతిపెద్ద ఆన్‌లైన్ పట్టభద్రుల వేడుక నిర్వహిస్తామని ఎప్పుడూ ఊహించలేదు! ఇది భారతీయ మహిళలకు ఆంత్రప్రెన్యూర్‌షిప్ ప్రయాణాన్ని మొదలు పెట్టించి, ఆర్థిక స్వావలంబన కల్పించే మా లక్ష్యాన్ని నెరవేర్చుతున్న సంకేతం. ఫ్యాషన్ రంగంలో లెజెండ్ హునర్ మెంటార్ నితా లుల్లా కూడా ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థుల విజయాన్ని చూశారు. ఆమె అన్నారు హునర్ కమ్యూనిటీలో 30 లక్షలకుపైగా మహిళలు, 65 వేల విద్యార్థులు ఉన్నారు. వీరిలో 30% మంది నెలకు రూ.50,వేల కంటే ఎక్కువ ఆదాయం సాధిస్తున్నారు.

# బ్రిటిష్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు సీతారాం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : భారతదేశ స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ ప్రభుత్వ పాలన వ్యతిరేకంగా పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు మెగావత్ సీతారాం నాయక్ అన్నారు. మంగళవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య దినోత్సవం సందర్భంగా హస్తినాపురం డివిజన్లోని సిగ్నల్ వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి బాదరాజు భవాని అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఏఐఎస్ఎఫ్ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రమే లక్ష్యంగా బ్రిటిష్ ప్రభుత్వం పై వ్యతిరేకంగా పోరాడుతూ ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరం బెనారస్ విశ్వవిద్యాలయంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, ఆజాద్ ల ఎందరో వీరుల ఆశయ సాధన కోసం బాబ్రుద్దీన్, ప్రేమ్ నారాయణ భార్గవ్ ల నాయకత్వంలో 1936 ఆగస్టు 12న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందని ఆయన తెలిపారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల బానిస చెర తెర నుంచి మాతృభూమి విముక్తికై సాగిన వీరోచిత పోరాటంలో పిడికిలెత్తి బిగించి స్వాతంత్రం జన్మ హక్కు అంటూ చాటు చెప్పి గర్జించిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి సంఘం ఏర్పడి విద్యా పరిరక్షణ విద్య విధానం తో పాటు కామన్ విద్యా విధానం అమలుపై నిరంతరం పోరాటం సాగిస్తూ 89 వసంతాలు పూర్తిచేసుకుని 90 వసంతంలో అడుగుపెట్టిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. ఈ దేశం రాష్ట్రంలో విద్య వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపన్నారని ఆరోపించారు. ఏ ఏసు వీరోచిత పోరాటాలతో 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటు హక్కు కల్పించే విధంగా పోరాటం చేసిందని, మళ్లీ దేశ తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటంగా ఏఐఎస్ఎఫ్ చరిత్ర నిలిచిందని ఆయన గుర్తు చేశారు. విద్యార్థుల సమస్యల కోసం అనేక పోరాటాలు నిర్వహించి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్, హాస్టల్ విద్యార్థులకు మిస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచించడంలో ఏఐఎస్ పోరాటం విరోచితమని ఆయన అభివర్ణించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ వ్యవస్థకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడానికి ఒక భాగంగా ఆలోచన చేస్తుందని దీనిపై విద్యార్థి ఉద్యమాలు మరింత చేయాల్సిన బాధ్యత విద్యార్థి సంఘాలపై ఉన్నదని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తులో పేదలకు విద్యను దూరం చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్కరణ పేరుతో విద్య వ్యవస్థను పూర్తిగా వ్యాపార వ్యవస్థగా మార్చడంలో ఈ ప్రభుత్వాలు కుట్ర పన్నారని విమర్శించారు. భవిష్యత్తులో విద్యార్థులు ఏకమై వారి హక్కుల కోసం పోరాటం చేసే రోజులు ఉన్నాయన్నారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ సరూర్నగర్ మండల కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయక పోవడం దారుణం అన్నారు. బి.యన్.రెడ్డి డివిజన్లో చూస్తే అధ్వానంగా ఉందని కనీస సౌకర్యాలు లేకుండా మారాయని ఆయన విమర్శించారు. భవిష్యత్తులో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మరింత ఉద్యమాలు నిర్వహించడానికి విద్యార్థులను చైతన్యం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సంతోష్, రేణుక, ఉష, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పంజాగుట్ట లలితా జ్యువెలర్స్ ఎదుట ఫ్లైఓవర్‌పై గుర్తు తెలియని వ్యక్తి ప్రమాదంలో మృతి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని లలితా జ్యువెలర్స్ ఎదుట ఫ్లైఓవర్‌పై ఒక గుర్తు తెలియని వ్యక్తి ప్రమాదానికి గురై మృతిచెందాడు. ఈ ఘటన ఈ నెల 11వ తేదీ తెల్లవారుజామున చోటుచేసుకుంది.. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ పి. రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం ౧ ఆగస్టు 10న రాత్రి 8 గంటల నుండి 11వ తేదీ ఉదయం 8 గంటల వరకు, హోంగార్డ్ 9754 సత్యనారాయణ ప్రసాద్‌తో కలిసి పెట్రో కార్-2లో పర్యవేక్షణ విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఉదయం 3.25 గంటలకు వెంకటేశ్ అనే వ్యక్తి నుంచి డయల్ 100కు ఫోన్ కాల్ వచ్చింది. అందిన సమాచారంతో, లలితా జ్యువెలర్స్ ఎదుట ఉన్న ఫ్లైఓవర్‌పై సుమారు 35-40 ఏళ్ల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి కిందపడిపోయి ఉన్నాడని గుర్తించారు. వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, అతను తీవ్ర గాయాలతో ఉన్నట్లు గమనించారు. తదుపరి, బాధితుడిని 108 అంబులెన్స్ ద్వారా గాంధీ ఆసుపత్రికి తరలించారు. అయితే, వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు చికిత్స పొందుతూ అతడు మృతిచెందినట్లు ధృవీకరించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి గుర్తింపునకు సంబంధించి సమాచారం ఉన్న వారు పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని మినీ ట్యాంక్ ఏర్పాటు చేయాలి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజు విగ్రహాన్ని సఫిల్ గూడా మినీ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేయాలని గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బత్తిని నరసింహ గౌడ్ కోరారు. గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిహెచ్ఎంసి ఉప కమిషనర్ జాకీయా సుల్తానాకి వినతి పత్రం సమర్పించారు. దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా బత్తిని నరసింహా గౌడ్ మాట్లాడుతూ,సర్దార్ సర్వా యి పాపన్న గౌడ్ గత 300 ఏళ్ల క్రితమే బహుజనులను ఏకం చేసి,36 సంస్థానాలాకు వివిధ కులాల నాయకులను రాజులను చేశారని తెలిపారు. చివరగా గోల్కొండ కోటపై మొగల్ చక్రవర్తిని ఓడించి పరిపాలన కొనసాగించిన మహా వీరుడు సర్దార్ సర్వా యి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆ మహానీయుని చరిత్రను భావి తరాలకు తెలియడం కోసం మల్కాజిగిరి సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈనెల 18వ తేదీన జరుగబోయే ఆ మహనీయుడి జయంతి కార్యక్రమాన్ని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్య క్రమంలో సంక్షేమ సంఘం నాయకులు వాస గొని శ్రీనివాస్ గౌడ్, జీను కుంట్ల రమేష్ గౌడ్, బీసీ కులాల ఐక్యవేదిక నాయకులు కాసర్ల నాగరాజు, సంపత్ గౌడ్, జీడి నవీన్ గౌడ్, జీడి సాయి గౌడ్, ముద్దాపురం కొండల్ గౌడ్, నగేష్ గౌడ్, నూనె ముందల నరహరి, బి.శ్రీని వాస్ గౌడ్, కామేశ్వర్ గౌడ్, ఏడు కొండలు గౌడ్, భిక్షపతిగౌడ్, జీడి సాయిగౌడ్, బి.రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# కుంకుమార్చనకు బయలు దేరిన కార్పొరేటర్ సునీతయాదవ్ గృహనిర్బంధం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బంజారా హిల్స్ పెద్దమ్మ గుడిలో మంగళవారం నిర్వహించ నున్న కుంకు మార్చన కార్యక్రమానికి బయలు దేరిన మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ని నేరేడ్ మెట్ పోలీసులు ముందస్తుగా గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...కాంగ్రెస్ సర్కార్ నిరంకుశ, నియంతృత్వ చర్యను ఆమె తీవ్రంగా ఖండించారు.ఆనాడు నిజాం పాలనలో, ఈ రోజు కాంగ్రెస్ పాలనలో జాతీయ జెండా ఎత్తాలన్నా, పూజ లు చేసుకోవాలన్నా ఆంక్షలు విధిస్తున్నారని తెలిపారు. ఇన్నాళ్ళూ హిందువుల గుళ్ళను పడగొట్టినా, పూజలను అడ్డుకున్న మతోన్మా దులకు అండగా నిలబడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు వాళ్ళ లక్ష్యాన్ని కూడా తమ భుజా న ఎత్తుకుందని విమర్శించారు. అమ్మవారి విగ్రహాన్ని దొంగతనం చేసిన్రు, బోనాలు పగల గొట్టింరు, హిందువులను చిత్రవధ చేసింద్రు, తమ ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆల యాన్ని కాపాడుకునేందుకు బిజెపి, హిందూ సమాజం ఓ యుద్ధమే చేసింది, విజయం సాధించిందన్నారు. అయినా కళ్ళు సల్లబడని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అక్కడ హిందు వుల పూజలను అడ్డుకుంటోందని ఆమె విమ ర్శించారు. అక్రమ అరెస్ట్ లతో ఆలయాలలో దేవాలయాలు సందర్శనను, పూజలను అడ్డుకోలేరని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ స్పష్టం చేశారు.

# కాలనీ వాసులతో మమేకం




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవరం వెంగళ్రావు నగర్ డివిజన్ కళ్యాణ్ నగర్ ప్రెసిడెంట్ సత్యనారాయణ ని మాగంటి వజ్రనాథ్ కలిశారు.. రాబోయే ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ కి మద్దతుగా నిలవాలని కోరారు..మాగంటి వజ్రనాథ్ కి సంపూర్ణ మద్దతు కళ్యాణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రకటించినట్టు తెలిపారు.

# ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఇక్కడ..

▶▶ ప్రభుత్వ భూములు రిజిస్ట్రేషన్ చేయబడును , ▶▶ వివాస్పద భూములు ఉన్నా సరే,

▶▶ ప్రభుత్వ నియమ,నిబంధనలు నాకు వర్తించవు, ▶▶ యధేచ్ఛగా అక్రమ రిజిస్ట్రేషన్స్ చేస్తున్న సబ్ రిజిస్ట్రార్..

▶▶ మీడియాలో వార్త కథనాలు వస్తే నాకేంటి..? ▶▶ ఉన్నతాధికారులకు సైతం తెలుసు !

▶▶ మోనోపాలి..లాగా వ్యవహరిస్తున్న సబ్ రిజిస్ట్రార్



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి/ ఎల్బీనగర్: తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారిన గత ప్రభుత్వం లోని అవినీతి అక్రమాలు,అవకతవకలు ఒక్కొక్కటిగా బయటకు పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏ.సీ.బీ. విజిలెన్స్ విభాగాలు చాలా యాక్టివ్ గా పని చేస్తున్నాయి. అందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రోజు ఏదో ఒక ప్రాంతంలో ఏ.సి.బి. దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఎన్నో అవినీతి చేపలు ఏ.సి.బి. వలకు చిక్కుతునే ఉన్నాయి. చిన్న చిన్న, చేపలు మొదలు కోని పెద్ద, పెద్ద తిమింగలాలు ఏ.సి.బి. వలకు రోజు ఏదో ఒక చోట చిక్కుతునే ఉన్నాయి. అలాంటి సంఘటనలు మనం సామాజిక మాధ్యమాల్లో, మీడియాలో చూస్తూనే ఉన్నాం. ఒక వైపు రాష్ట్ర వ్యాప్తంగా ఏ.సి.బి. దాడులు జరుగుతుంటే (మేడ్చల్ మల్కాజ్గిరి ) జిల్లా పరిధిలోని ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్, ఏ. విజయ జ్యోతి ఉప్పల్ రెవెన్యూ మండలం పరిధిలోని సర్వే నెంబర్ 87/4 నాగోల్ విలేజ్ లో ఉన్న సర్వే నెంబర్ రెవెన్యూ రికార్డు ప్రకారం లావుణి పట్టా ( ప్రభుత్వ భూమి)3.25 గుంటలు, నిషేధిత జాబితాలో ఉంది సెక్షన్ ( 22.ఏ )ప్రకారం ఏలాంటి రిజిస్టేషన్ చేయకూడదు. 87/4 సర్వే నెంబర్ పై ఫిర్యాదులు ఉన్న వాటిని ఏ మాత్రం లెక్క చేయకుండా, 87/4 సర్వే నెంబర్ లో ఇటీవల 17/05/2025 రోజున రిజిస్టేషన్ చేయడం జరిగింది. అందుకు సంబంధించిన డాక్యుమెంట్ నంబర్స్ 1) 6963/2025,2) 6419/2025 ఇలా ఎన్నో వివాదాలు ఉన్న భూములను సైతం రిజిస్టేషన్స్ చేస్తున్న ఘనత ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ దక్కుతుంది. మీడియాలో ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ పై వార్త కథనాలు వచ్చిన ఐ డోంట్ కేర్ నన్ను ఎవరూ ఏమి చేయలేరు, నాపై ఉన్నతాధికారులు ఎవ్వరూ చర్యలు తీసుకోరు. నేను చేస్తున్న రిజిస్టేషన్స్ గురించి అందరికి తెలుసు అంటూ ,మోనో పాలజీ లా వ్యవహరిస్తున్నా తీరు మనకు స్పష్టంగా అర్థం అవుతుంది. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సబ్ రిజిస్ట్రార్ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందుతున్న మౌనం పాటించడం వెనుక అంతర్యం ఏమిటి, అవినీతి అక్రమాలలో ఉన్నతాధికారులకు సైతం చీకటి ముడుపులు అందుతున్నాయే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏ.సి.బి. విజిలెన్స్ ఉన్నతాధికారులు ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పై దృష్టి సారిస్తే ఎన్నో అవినీతి అక్రమాలు బయటపడే అవకాశాలు ఉన్నాయి. ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ అవినీతి అక్రమాల పై ఉన్నతాధికారులు స్పందించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటారా..? లేక అవినీతిలో మేము సైతం వాటాదారులమే అని సర్దుకుపోతారా అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.మరో కథనంతో మీ ముందుకు..

## గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను వేగవంతంచేసి పూర్తి చేయాలి

● ***మొదటిపేజీ తరువాయి...*** సోమవారం ఆయన ప్రత్యేకంగా గోల్కొండ కోటను సందర్శించి,అక్కడ చేపడుతున్న ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన , జిల్లాలో తరచుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చేపట్టే కార్య క్రమానికి ఏక్కడకూడా ఇబ్బందులు కలుగకుండా వాటర్ ప్రూఫ్ షామియానాలు, వాటర్ ప్రూఫ్ జనరేటర్,నిరంతరం విద్యుత్,తాగునీరు, బారికేటింగ్, గ్యాలరీలు,పాల్గొనే అతి థులు,విద్యార్థులు, పుర ప్రజలకు సీటింగ్ కెపాసిటీ, సౌండ్ సిస్టమ్ తదితర అంశాలపై ఉన్నత స్థాయి అధికారులతో కల్సి ప్రత్యేకంగా ఆయన సమీక్షించారు. కార్యక్రమ నిర్వహణలో ఏక్కడకూడా ప్రొటోకాల్‌కు ఇబ్బందులు కలుగకుండా నిబద్ధతతో వ్యవహారిం చాల ని, స్టేజీని ఏర్పాటు చేపట్టి సుందరీకరణ చేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ,ప్రైవేట్ పాఠ శాలల విద్యార్థులు కార్యక్రమంలో ఏక్కువగా పాల్గొంటున్నందున, ఏక్కడకూడా ఇబ్బం దులు కలుగకుండా చూసు కోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి వచ్చే పోలీసుల గౌరవ వం దనం,పోలీస్ కవాతును ఉన్నతాధికారులతోకల్సి వీక్షించారు. ఈ కార్యక్రమంలో నగర అదనపు సి.పి. విక్రమ్‌సింగ్ మాన్, హెచ్.ఎం.డి.ఏ. కమీషనర్ ఆశోక్‌కుమార్, సమాచార శాఖ కమీషనర్ సి.హెచ్. ప్రియాంక, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, జే.ఏ.డి. ప్రొటో కాల్ సంచాలకులు శివ లింగయ్య, ఖైరతాబాద్ బల్దియా జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి,ఆర్.అండ్ బి.,బల్దియా,హెచ్.ఎం.డి.ఏ.విద్యుత్,జలమండలి,బల్దియా సర్కిల్–13 అధికార,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిసిల పట్ల చిత్తశుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్ బిల్లుని వెంటనే ఆమోదించాలి

### సిపియం సర్కిల్ కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:తెలంగాణ రాష్ట్ర నుండి పార్లమెంటుకు 8 మంది సభ్యులను పంపినా నేడు ఎనిమిది మంది సభ్యులను పంపిన నేడు ఎనిమిది సభ్యులు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న తెలంగాణకు మొండి చేయి చూపిస్తున్నారని సిపియం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో బిసి బిల్లు ఆమోదించి గవర్నర్ పంపితే అది అమలు చేయకుండా ఆమోదించకుండా తొక్కి పెడుతున్నారని, బిజెపి మాటల్లో తేనె చేతలు మాత్రం విషము గక్కే విధంగా ఉన్నాయని ఆయన మండి పడ్డారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ హయత్‌నగర్ సర్కిల సమావేశం మంగళవారం కొత్త గణేష్‌గౌడ్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పాల్గొన్న పగడాల యాదయ్య మాట్లాడుతూ కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్‌రెడ్డి కానీ, బండి సంజయ్ కానీ తెలంగాణకు నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారన్నారు. బిసి బిల్లు రాష్ట్రపతితో ఆమోదింపచేసి రేపు జరిగే ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలోని అనేక ప్రాంతాల్లో అనేక రకాల సమస్యలు తాండవిస్తున్నాయని సమస్యల సాధన కోసం ఐక్య పోరాటాలే శరణ్యమని కలిసి




వచ్చే పార్టీలతో కలిసి సమస్యల సాధన కోసం ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపియం నాయకులు చంద్రమోహన్, కీసరి నర్సిరెడ్డి, సిహెచ్.క్రిష్ణయ్య, భీమనపల్లి కనకయ్య, సిహెచ్. మల్లేశం, బూరెల్లి భాస్కర్, దోనూరు క్రిష్ణారెడ్డి, జక్కిడి అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ మోది రాష్ట్రీయ సంఘ్ ట్రస్ట్ జాతీయ కార్యదర్శిగా డా. అండెకార్ శ్రీనివాస్ నియామకం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: మిషన్ మోది రాష్ట్రీయ సంఘ్ ట్రస్ట్ జాతీయ కార్యదర్శిగా శంషాబాద్ పట్టణానికి చెందిన మోర్డ్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకులు డా. అండెకార్ శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఠాకూర్ చేతులమీదుగా డా. ఎ. శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం డా. ఎ. శ్రీనివాస్ మాట్లాడుతూ మోర్డ్ స్వచ్ఛంధ సంస్థద్వారా తాను గత 20 ఏళ్ళకుపైగా పలు సామాజీక సేవా కార్యక్రమాలను చేపడుతున్నందుకుగాను,ఆ సంస్థవారు తనకు ట్రస్ట్‌లో జాతీయ కార్యదర్శిగా నియమించారని ఆయన చెప్పారు. తాను ఏలాంటి లాభాపేక్ష లేకుండా సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టి అందరికి అండగా నిలవడమేగాక,ప్రజలను చైతన్య పర్చడం,వ్యాధులపట్ల తగిన అప్రమత్తపై అవగాహన సదస్సులు నిర్వహించి, ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు ఆయన తెలిపారు. తనపట్ల ఎంతో నమ్మకం,విశ్వాసంతో,తనను ట్రస్ట్‌లో జాతీయ కార్యదర్శిగా నియమించినందుకు ప్రత్యేకంగా ట్రస్ట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఠాకూర్‌ను,హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు సోను రాణిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

### నల్గొండ ఎక్స్ రోడ్ - ఓవైసీ జంక్షన్ ఫ్లైఓవర్ పనులు త్వరగా పూర్తి చేయండి



***మొదటిపేజీ తరువాయి...*** అనంతరం కమిషనర్ మలక్‌పేట్ ఆర్ యూబి వద్ద వరద నీటి నిల్వ సమస్యను పరిశీలించారు. దీనికి ప్రత్యామ్నాయ డ్రైనేజ్ మార్గాలను పరిశీలించి ప్రతిపాదనలు ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.అనంతరం కమిషనర్ దబీర్‌పురా ప్రాంతంలోని నాలా లను పరిశీలించారు.వర్షాల సమయంలో నాలా లో వర్షపు నీరు సజావుగా ప్రవహించేలా చూస్తూనాలా సమీప ప్రాంతాల ప్రజలు వరద ముంపుకు గురికాకుండా చూడాలన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ కర్ణన్ మాట్లాడుతూ... నల్గొండ ఎక్స్ రోడ్ నుంచి ఓవైసీ జంక్షన్ వరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ సమీప ప్రాంతాల మధ్య కనెక్టివిటీ పెంచడంలో , ట్రాఫిక్ ఇబ్బందులు దూరం చేయడంలో కీలకంగా నిలుస్తుందన్నారు. అన్ని క్షేత ఇబ్బందులు, సవాళ్లను అధిగమించి, ఈ ప్రాజెక్టు సంబంధించిన భూసేకరణ పూర్తిచేసి నిర్మాణ పనులను 2026 మార్చిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.క్షేత్ర పర్యటనలో కమిషనర్ వెంట మలక్‌పేట్ డిప్యూటీ కమిషనర్ ఎం.కె. ఐ. అలీ, మెయింటెనెన్స్ ఈ ఈ పీర్‌సింగ్, ప్రాజెక్ట్ ఈ ఈ గోపాల్ తదితరులు లు ఉన్నారు.

IN THE COURT OF THE I JUNIOR CIVIL JUDGE: : MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: L.B. NAGAR
O.S. No. 1044 Of 2025

Between:
Induri Raja Gangaiah ...Plaintiff
AND
Thasildar & All concerned ...Defendants

To,
All concerned

Please take notice that the above named plaintiffs were filed the above suit for declaration of legal heirs against defendant and all concerned and this for all concerned before this Hon'ble court, and the same is posted to 16-09-2025, if any person or persons having any objection for the above said case are hereby requested to appear in person or by pleader before this Hon'ble court on 16-09-2025 at 10-30 a.m. failing which the matter will be decided in your absence and decreed exparte.

// BY THE ORDER OF THE COURT//
G. SUDARSHAN
Advocate
H. No. 10-149/2/3, PVN Colony, Malkajgiri, Hyderabad - 47.
Cell: 9848487222

IN THE HON'BLE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: KUSHAIGUDA, MALKAJGIRI
SOP.NO. 28 OF 2025

Between
1.Mr. Chemudupati Venkata Satya Subba Rao Satish S/o. Late .C.S.Murthy, Aged: 69 yrs, Occupation: Colonel (Retd) R/o. 5-9-263/17, DYR Garden Function Hall Yapral, Secunderabad-500087 ...Petitioner
And
1. The Branch Manager, Slate Bank of India, Bhaskar Rao Nagar Branch, Plot. 8 & 9, Sai GNR Residency, Bhaskar Rao Nagar Colony, Sainikpuri-500094.
2. All Concerned ...Respondent

PUBLICATION ORDER

The above said SOP No. 28 of 2025 is filed by the above PETITIONER for Grant Succession Certificate stating all that petitioner is successor to the amount lying in the bank in the name of late to Late. Chemudupati Sujatha. The ALL CONCERNED Defendants to take notice that date of hearing of the above SOP No. 28 of 2025 is fixed on 20-08-2025 at 10.30 a.m. The All concerned Defendants should present themselves in person or through their counsel on 20-08-2025 at 10.30 a.m failing which the matter will be decided Ex Partee

K.BADRI & ASSOCIATES
ADVOCCATES
103, 1sst Floor, Plot No. 833, B Plaza, Defence Colony, Sainikpuri, Secunderabad-500094 TS,
Cell: 9908195090

IN THE COURT OF THE II ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-VI ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, MEDCHEL-MALKAJGIRI DISTRICT, AT: L.B.NAGAR
O.S. No.1007 Of 2025

Between:
Arigala Megamala And another ...Plaintiffs
And
1. The Tahasildar, Uppal Medchel-Malkajgiri District
2. All Concerned. ...Defendants

Whereas the above named Plaintiffs have filed the above suit seeking the declaration as legal heirs of Late Arigala Bikshapathi @Aragilla Bixapathy who died on 22.12.2023,. Therefore, all concerned are hereby requested to appear before the Hon'ble court at 10.30 A.M. on 04-09-2025 either in person or through Counsel duly instructed if you have any objection. Otherwise the matter will be heard and decided exparte in your absence.

The suit schedule property comprises Plot Nos. 360/A and 360/B in Survey Nos. 200, 201, and 202, admeasuring 100 square yards (83.6 sq. meters), situated at Venkatreddy Nagar Colony, Ramanthapur, Uppal Mandal, under GHMC limits, Rangareddy District (now Medchal-Malkajgiri District), Telangana. A residential house with two rooms on the ground floor was constructed thereon, bearing Municipal House No. 3-16-106/14/360/A, Venkatreddy Nagar, Ramanthapur, Hyderabad - 500013 and the boundaries below NORTH: 20 FEET WIDE ROAD, SOUTH:PLOT NO.362 EAST: 30 FEET WIDE ROAD, WEST :PLOT NO.361

// BY ORDER OF THE HON'BLE COURT//
(Pilli Sandeep), ADVOCATE,
#119/A Westpart, Road No.16, Snehapuri Colony, Nagole Hyderabad,Telangana.
Ph: 90328-53654

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT: HYDERABAD.
O.S. No. 3254 of2025

Between :
(1). Sri.CHEJETI SAMBI REDDY, S/o.Late.CHEJETI CHINAHANIMI REDDY, aged about 87 years, Occ: Retd. Employee,R/o.H.No.1-8-1/B/25/A, Bagh Lingampally, Musheerabad, Hyderabad District, Telangana State-500 044.
(2).Sri. CHEJETI ANJI REDDY, S/o. Sri. CHEJETI SAMBI REDDY,aged about 60 years, Occ: Pvt.Service,R/o.H.No.3-4-529, Flat No-401,Mourya Majestic Apts, Narayanaguda,Near Reddy Womens College,Barkathpura, HIMAYATH NAGAR MANDAL, Hyderabad District, Telangana State-500 027. … Plaintiffs
AND
(1). THE TAHSILDAR, HIMAYATH NAGAR MANDAL,Hyderabad District, Telangana State-500 029.
(2). ALL CONCERNED ...Defendants

To
ALL CONCERNED

Please take notice that the above suit filed by the Plaintiffs to DECLARATION OF LEGAL HEIRS that the Plaintiffs are LEGAL HEIRS/SURVIVING LEGAL REPRESENTATIVES of the deceased Late Smt. CHEJETI ARUNA DEVI, W/o. Sri. CHEJETI SAMBI REDDY.who was expired/died on 02-05-2025. The above suit is posted to 11-09-2025 for your appearance. If any person or persons having any objections in respect of the above said claim, are hereby directed to appear either in person or through pleader with defense if any at 10-30 a.m on the above said date 11-09-2025 before the above said Hon'ble Court, failing which the matter will be heard and determined ex-parte.

(BY ORDER OF THE HON'BLE COURT)
P.P.RAJU& MURALI MOHAN MOOLA
Advocates
LIGH-489, H.B Colony, Moula-Ali, Hyderabad-500 040.
Cell No.9866456223
COUNSEL FOR THE PLAINTIFFS

# జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : మంత్రి దామోదర రాజనర్సింహ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్ అన్నారు. నగరంలోని షేక్‌పేట్ సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ పాఠశాలయందు జాతీయ నులి పురుగుల దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి,కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18వ తేదివరకు రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 96,17,000లకుపైగా విద్యార్థిని,విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను అందించనున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వ,ప్రైవేట్ కళాశాలలు,పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలోని 35,700 అంగన్‌వాడి కేంద్రాల్లో ,52,165 వివిధ పాఠశాలల్లో నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ కమీషనర్ సంగీత సత్యనారాయణ ప్రసంగిస్తూ 1-19సంవత్సరాలలోపు పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్‌ను అందించనున్నట్లు,బా,లబాలికలు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని,నులి పురుగులవల్ల కలిగే ఆరోగ్య నష్టాలపైకూడ పిల్లలకు వివరించాలన్నారు. జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ జిల్లాలో సుమారు 11లక్షల మందికి జాతీయ నులిపురుగుల దినోత్సవంను పురస్కరించుకుని,ఈనెల 18వ తేదిరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు,అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ కళాశాలలు,పాఠశాలల్లో ప్రణాళిక ప్రకారం నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర మంత్రి చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను అందజేసి,ప్రత్యేకంగా గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. వెంకటి, పాఠశాల ప్రిన్సిపాల్ బాలస్వామి,డి.ఐ.ఓ. డా. శ్రీధర్, డి.ఎం.ఓ. రాములు,షేక్‌పేట్ మండల తహసిల్దార్ వై. అనితారెడ్డితోపాటు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ కాంప్లెక్స్‌లో ఘనంగా ఎల్లమ్మ దేవి కళ్యాణం

- కళ్యాణానికి హాజరైన బిసి నేత జాజుల శ్రీనివాస్‌గౌడ్
- విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు
- అతిథులకు కృతజ్ఞతలు తెలిపిన జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్‌లో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ ఎల్లమ్మ దేవి కళ్యాణం జరిపించారు. జగన్నాదం స్వగృహంలో జరిగిన ఈ కళ్యాణ మహోత్సవంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ నాయకులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ హాజరై లోక కళ్యాణార్థం, తమ మొక్కుల చెల్లింపు కోసం ఇలాంటి పండుగలు చేయడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పండుగ నిర్వాహకులు కౌలె జగన్నాదం వెంకటలక్ష్మి దంపతులతో పాటు మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు క్రిష్ణమూర్తి, కంజర్ల క్రిష్ణమూర్తి, మోహన్‌చెరుకు ఐక్య సంఘం అధ్యక్షులు, కనకాల శ్యామ్ బిసి నాయకులు, శ్రీనివాస్‌గౌడ్ బిసి నాయకులు,నరేష్ బిసి నాయకులు, శ్రీనివాస్‌చారి, గంగాభవాని, బోనాల ఇందిర, కె. రాజు, కనపర్తి లక్ష్మణ్, అడ్వకేట్ నవీన్, కౌలె అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



# వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : సిఐ నరసింహ రాజు

## వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా.. బాలానగర్ పోలీసుల శాంతి సమావేశం..




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వినాయక చవితి నవరాత్రులు సమీపిస్తున్న వేళ శాంతి భద్రతల పరిరక్షణకు బాలానగర్ పోలీసులు సిద్ధమవుతున్నారు. బాలానగర్ సీఐ నర్సింహ్ రాజు భద్రతా ఏర్పాట్లపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈసారి నవరాత్రుల సందర్భంగా మండపాల సంఖ్య పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని, అన్ని కమిటీలను ముందుగానే అప్రమత్తం చేస్తూ సీఐ, డిఐ సక్రమ్ స్వయంగా భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.

ఈ నేపథ్యంలో బాలానగర్ సీఐ నర్సింహ్ రాజు అధ్యక్షతన ముందస్తు వినాయక చవితి శాంతి సమావేశం వివిధ మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు తోకలసి నిర్వహించారు. సీఐ నరసింహారాజు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, నిర్వాహకులు, ప్రజలు పోలీసుల సూచనలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా మండపాల నిర్వాహకులు పోలీసులతో సహకరించాలని సీఐ నర్సింహ్ రాజు కోరారు. ముఖ్యంగా మండపాల ఎత్తు, పొడవు, వెడల్పు, విగ్రహాల పూర్తి సైజును పోలీసులకు ముందుగానే తెలియజేయాలని సూచించారు. అన్ని మండపాల నిర్వాహకులు పోలీస్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చూడాలని స్పష్టం చేశారు. విద్యుత్ పనులను అనుభవజ్ఞులైన ఇంజినీర్లచే నిర్వహించాల్సిందిగా, షార్ట్ సర్క్యూట్ల నివారణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మండపల వద్ద నూనె దీపాలు వెలిగించినపుడు ఎలాంటి ప్రమాదం జరగకుండా.. అవసరమైన ఏర్పాట్లు ఉంచాలని సూచించారు. మండపాల వద్ద ఎలాంటి పేలుడు పదార్థాలు, మత్తు పదార్థాలు, జూదం, డీజే సిస్టమ్‌లు వాడరాదని, తప్పనిసరిగా సీసీటీవి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం డిఐ సక్రమ్ మాట్లాడుతూ ప్రజలకు, మండపాల నిర్వాహకులకు కొన్ని సూచనలు చేశారు.. ప్రజలు, మండపాల నిర్వాహకులు అందరూ కలిసి శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని. మండపాల నిర్వాహకులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలన్నారు. పోలీసులు పేర్కొన్న సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరామ్ నగర్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులను మంగళవారం కాలనీ అసలు ఎన్నుకున్నా రు. అధ్యక్షుడిగా గొలుసు శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ వి.నాగార్జున రెడ్డి, ట్రెజరర్ మహేష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ లుగా ప్రభాకర్, తన్నీరు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# సాంబశివరావు రచించిన పుస్తకాల ఆవిష్కరణ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 12 : సంస్కృత మహోత్సవం సందర్భంగా ప్రముఖ సంస్కృత పండితులు, సీనియర్ సంస్కృత ఉపన్యాసకులు డా. స్వర్ణ సాంబశివరావు రచించిన సంస్కృత కావ్య విమర్శ, సంస్కృత కావ్య పాత్రోచితభాషా సంస్కృత కావ్యం, అలంకార ఏ శాస్త్ర, ఆంగ్ల పుస్తకాల ఆవిష్కరణ సభ సాధన సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో భారత్ వికాస్ పరిషత్ సత్సంగ్ హాల్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహామహోపాధ్యాయ డా. దోర్బల ప్రభాకర శర్మ పాల్గొని పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంబశివరావు రచించిన కావ్యాలు అద్భుతంగా ఉన్నాయని సరళమైన భాషలో అందరికీ అర్థమయ్యే రీతిలో ఉన్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని కావ్యాలు రచించాలని ఆకాంక్షించారు. నారుమంచి అనంత క్రిష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డా.చిలకమర్రి లక్ష్మినాధాచార్యులు, ఏ. జల్వేందరరావు సంస్థ అధ్యక్షులు సాధన నరసింహాచార్య కార్యదర్శి శంభునికుమార్ పాల్గొన్నారు. అష్టావధాని మరంగంటి కులశేఖరాచార్యులు పుస్తక సమీక్ష చేశారు. సభకు ముందు కుమారి మద్దికొండ శ్రీకీర్తన ప్రదర్శించిన కూచిపూడి నాట్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి.

# సింగర్ సిద్ శ్రీరామ్ మొట్టమొదటి సింగింగ్ టూర్



అమీర్ పేట,మేజర్ న్యూస్:ప్రముఖ గాయకుడు సిద్ శ్రీరామ్ ఈ సంవత్సరం నవంబర్, డిసెంబర్‌లలో తన మొట్టమొదటి మల్టీ సిటీ ఇండియన్ టూర్ తో తన అభిమానులను, సంగీత ప్రేమికులను మంత్ర ముగ్ధులను చేయనున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రేక్షకులకు తన పవర్ ప్యాక్డ్ ప్రదర్శనతో అలరించనున్నారని అన్నారు.ఫ్యాట్ ఏంజెల్ అండ్ జొమాటో డిస్ట్రిక్ట్ సమర్పిస్తున్న ఈ పర్యటన...సిద్ కళాత్మకతను దేశంలోని మూడు ప్రధాన నగరాలకు చేరుకోనుందని అన్నారు.సిద్ లైవ్ మ్యూజిక్ కన్సర్ట్ నవంబర్ 22న బెంగళూరు, నవంబర్ 29న చెన్నైతో పాటు ఇయర్ ఎండింగ్ సెలబ్రేషన్స్ ను తలపించేలా డిసెంబర్ 13న హైదరాబాద్ లో గ్రాండ్ గా నిర్వహించనున్నారు.ప్రతి లైవ్ కన్సర్ట్ సాయంత్రం 5:00 గంటలకు ప్రారంభమవుతుంది.ఈ పర్యటన సిద్ శ్రీరామ్ తమిళం,తెలుగు,కన్నడ మరియు మలయాళం వంటి విభిన్న భాషల్లో పాడిన హిట్ సాంగ్స్ తో హోరెత్తించనుంది.అంతే కాకుండా ఆయా నగరాలకు చెందిన మ్యూజిక్ లవర్స్ ఇష్టపడే సెలెక్టివ్ పాటలతో సరికొత్తగా క్యూరేట్ చేస్తుందన్నారు.ఇందులో పరిమిత కాలంలో ఒకటి కొంటే మరొకటి ఉచితంగా పొందే ఆఫర్ ఉండటం విశేషం అని అన్నారు.ఈ కన్సర్ట్ లో 15 వేల మందికి పైగా హాజరవుతారని అంచనా వేస్తున్నామని అన్నారు.

### గచ్చిబౌలిలో రూ.5 కోట్ల 42 లక్షల రూపాయలతో

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు...

**మొదటిపేజీ తరువాయి...** శరవేగంగా విస్తరిస్తున్న గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా నిలుపుతున్నామని అని అన్నారు.మన నగరాభివృద్ధి మన చేతుల్లోనే ఉందని, రానున్న రోజుల్లో మౌలిక సదుపాయాల కోసం మరిన్ని నిధులు కేటాయించి, గచ్చిబౌలి డివిజన్‌లోని అన్ని ప్రాంతాలను వేగవంతంగా అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాష్ట్ర, జిల్లా,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళ నాయకులు,మహిళా కార్యకర్తలు,అనుబంధ సంఘాల ప్రతినిధులు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు, అభిమానులు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆధునిక వైద్య సాంకేతికతతో రోగులకు ఉత్తమ చికిత్స



- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డీ శ్రీధర్ బాబు
- ఉదయ్ ఓమ్నీలో 'అత్యాధునిక రోబోటిక్ వ్యవస్థ' ప్రారంభం
- ఆర్థోపెడిక్ వైద్యంలో ఇది ఒక విప్లవం
- దక్షిణాదిలో అత్యాధునిక రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సేవలు
- రోగి కేంద్రీకృత ఆర్థోపెడిక్ సేవలకు నాంది




హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఆధునిక వైద్య సాంకేతికతతో రోగులకు ఉత్తమ చికిత్స అందించవచ్చని, త్వరగా కోలుకోవడానికి ఎక్కువ ఆస్కారం ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఐటీ %డ% పరిశ్రమల శాఖ మంత్రి డీ శ్రీధర్ బాబు తెలిపారు. దక్షిణాదిలో ఆర్థోపెడిక్స్, ట్రామా కేర్‌లో ఉదయ్ ఓమ్ని ఎంతో పేరుగాంచింది. అబిడ్స్, చాపెల్ రోడ్డులో ఉన్న ఉదయ్ ఓమ్ని హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన 'అత్యాధునిక మిస్సో రోబోటిక్ వ్యవస్థ'ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఇది దక్షిణ భారతదేశంలో అత్యంత కచ్చితత్వంతో కూడిన మొదటి ఆర్థోపెడిక్ వ్యవస్థగా చెప్పవచ్చు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉదయ్ ఓమ్ని హాస్పిటల్ తెలంగాణకు ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలను తీసుకురావడంలో ముందంజలో ఉందన్నారు. ఇక్కడ రోబోటిక్ సర్జరీ ప్రారంభించడం వల్ల ఎంతో మంది రోగులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ ప్రాంతంలో ఆర్థోపెడిక్ సంరక్షణ ప్రమాణాలు మరింత పెరుగుతాయన్నారు. సాంకేతికత మానవ జీవితాల్లో సానుకూల మార్పునకు శక్తివంతమైన ప్రేరణగా మారిందన్నారు. ఆధునిక ఆవిష్కరణలతో వైద్య రంగంలో జరిగిన మార్పులు అద్భుతమైనవన్నారు. శస్త్రచికిత్స తర్వాత కలిగే ఇబ్బందుల నుంచి బయటపడిన రోగుల ఆనందాన్ని మాటల్లో చెప్పలేమన్నారు. నైపుణ్యం కలిగిన వైద్యుడి చేతుల్లో జీవితాన్ని మార్చే శక్తి ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా రోబోటిక్ సర్జరీలు ఏటా 15 శాతం వృద్ధి చెందుతున్నాయని చెప్పారు. 2030 నాటికి మార్కెట్ 18 బిలియన్లకల డాలర్లకు చేరుకుంటుందని అంచనా ఉందన్నారు. భారతదేశంలో ఈ వృద్ధి మరింత వేగంగా ఏటా 20 శాతంతో కొనసాగుతోందన్నారు. ఇది రాబోయే కాలంలో ఉన్న అపారమైన అవకాశాలు, భవిష్యత్తు సామర్థ్యాన్ని తెలియజేస్తుందని పేర్కొన్నారు. పేదలకు ఉత్తమ వైద్య సేవలు అందించడానికి, ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఆధునిక వైద్య సాంకేతికతను ప్రవేశపెట్టడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా ఉదయ్ ఓమ్నీ హాస్పిటల్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ చీఫ్, డైరెక్టర్, ఎఫ్ఆర్సీస్ (ట్రామా, ఆర్థో) యూకే డాక్టర్ ఉదయ్ ప్రకాశ్ మాట్లాడుతూ దక్షిణాదిలో ఆర్థోపెడిక్స్, ట్రామా కేర్‌లో ఉదయ్ ఓమ్ని యాభై ఏళ్లగా ఎంతో పేరు సంపాదించింది. శస్త్రచికిత్సలు చేయడంలో నాకు ముప్పై ఏళ్ల అనుభవం కలదన్నారు. ఈ మూడు దశాబ్దాలలో వేల మోకాలి, నడుమ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఈ అత్యాధునిక రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ విభాగంతో కచ్చితమైన సేవలు అందించవచ్చన్నారు. సంప్రదాయ జాయింట్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సలలో అత్యుత్తమ ఫలితాలు ఉన్నాయన్నారు. అయినా, కొన్ని పరిమితులు కలవన్నారు. ఎంతటి నైపుణ్యం కలిగిన శస్త్రచికిత్స నిపుణులైనా ఎముకల అమరికలో స్వల్ప తేడాలు, గ్యాప్ బ్యాలెన్స్‌లో అసమానతలు, కట్‌లలో కచ్చితత్వ లోపం, అధిక కణజాల నష్టం వంటి సమస్యలు తలెత్తుతాయని చెప్పారు. ఇవి రోగి కదలిక సామర్థ్యం తగ్గిపోవడం, నిరంతర అసౌకర్యం, ఇంప్లాంట్ కాలం తగ్గిపోవడం వంటి సమస్యలకు దారి తీయవచ్చున్నారు. అధ్యయనాల ప్రకారం.. సరైన అమరిక, పటిష్టమైన ఫిక్సేషన్ వల్ల ఇంప్లాంట్ ఎక్కువ కాలం మన్నికగా ఉండే అవకాశాలు కలవన్నారు.

# అగ్రసేన్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

- సభ్యత్వ నమోదుపై విస్తృత ప్రచారం : అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అగ్రసేన్ జయంతిని ఘనంగా నిర్వహించడంతో పాటు సభ్యత్వ నమోదుపై విస్తృత ప్రచారం చేయాలని అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా అన్నారు. ఇందుకు సంబంధించి మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025–27 కాలానికి కేంద్ర కమిటీ సభ్యులు, శాఖల ఆఫీస్ బేరర్ల రెండవ ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఈ నెల 14న గురువారం సాయంత్రం 7 గంటలకు సికింద్రాబాద్ ప్యారడైజ్‌లోని అగర్వాల్ సమాజ్ బాంక్వెట్ హాల్‌లో జరుగుతుందని చెప్పారు. కేంద్ర కమిటీ, మొదటి ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన విధంగా, సభ్యత్వ రుసుమును ఒక్కొక్కరికి రూ.350 నుండి 2 సంవత్సరాలకు రూ.21 కు తగ్గించడం, ఆ తర్వాత సభ్యత్వ రుసుమును మార్చడానికి , నిర్ణయించడానికి కేంద్ర కమిటీకి అధికారం ఇవ్వడంపై చర్చ జరుగుతుందని వివరించారు. కేంద్ర కమిటీ మొదటి ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన విధంగా అగర్వాల్ సమాజ్ ఎన్నికలలో సెంట్రల్ యొక్క పదవీ విరమణ చేస్తున్న అధ్యక్షుడు, మాజీ అధ్యక్షుడికి శాఖల యొక్క పదవీ విరమణ చేస్తున్న అధ్యక్షుడికి ఓటు హక్కు కల్పించడంపై చర్చిస్తామన్నారు. కేంద్ర కమిటీ మొదటి ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన విధంగా వ్యాపార సంస్థల యజమానులుగా ఉన్న అగర్వాల్ సమాజ్ సభ్యులకు తమ ఉద్యోగులకు ప్రివిలేజ్ కార్డులను జారీ చేయడానికి అనుమతి ఇవ్వడంపై కూడా చర్చ జరుగుతుందని వివరించారు.

# దేశభక్తి పుట్టినరోజు వేడుక



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : పుట్టి నెలరోజులైనా చిన్నారి దేశభక్తి చాటుకుంది. స్వతంత్ర దినోత్సవ వేళ, హైదరాబాద్ జూబ్లీహిల్స్ శ్రీ కృష్ణ నగర్‌కు చెందిన రాజారావు మనవడు సైనిక దుస్తుల్లో తళుక్కుమన్నాడు. చేతిలో జాతీయ పతాకం, పక్కన బొమ్మ తుపాకి%ౌ% చూస్తూనే అందరి మనసులు దోచుకున్నాడు.

ఈ ప్రత్యేక ఆలోచన తాతయ్య రాజారావుదే. అమ్మ కల్యాణి, నాన్న సన్యాసిరావు, అమ్మమ్మ సత్యలత, మేనమామ యతిరాజు కలిసి చిన్నారిని అందంగా అలంకరించారు. జాతీయ పతాకం ఊపుతూ క్యూట్ స్మైల్ ఇచ్చిన చిన్నారి, చూసిన ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.

# అంగన్ వాడీ కేంద్రంలో సమస్యలు పరిశీలించిన డీసీ జకియా సుల్తానా, కార్పొరేటర్ ప్రేమ్ కుమార్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ దొడ్లబస్తీలోని అంగన్ వాడీ కేంద్రాన్ని మంగళవారం కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తా నాతో కలిసి పరిశీలించారు. అంగన్ వాడీ కేంద్రానికి మరుగుదొడ్లు ఏర్పాటు చేయాల ని, మంచినీటి సదుపాయం కల్పించాలని, పవర్ బోర్ రిపేరింగ్ చేయించాలని, ఈ అంగన్ వాడీ మరమ్మతులు చేయాలని స్థానికులు, కార్పోరేటర్, డీసీని కోరారు. దీనికి వారు సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ లక్ష్మణ్, డిఈ లౌక్య,ఏఎంహెచ్ ఓ మంజు ల, ప్రాజెక్ట్ అధికారి మల్లికార్జున్, ఏఈ దివ్య జ్యోతి, వాటర్ వర్క్స్ మేనేజర్ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ రజనీకాంత్, కాంగ్రెస్ నాయకులు నోరి సత్యమూర్తి, సత్యనారాయణ,ములుగు శ్రీనివాస్,అరుణ్, రత్నభూషణ్, రామకృష్ణ, స్థానికులు కరణం గోపి, వెంకటేష్, వినయ్ కుమార్, రాము, రాజు, శ్రీనివాస్, అంగన్ వాడి కేంద్రం చంద్రకళ, హేమలత, భారతమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# స్తంభాలకు ఉన్న నెట్‌వర్క్, నెట్, కేబుల్ వైర్ల తొలగింపు

– మరమత్తులకు ఇబ్బంది అవుతుంది – విద్యుత్ శాఖ అధికారులు – ముఖ్యమైన పనులు ఆగిపోతాయని స్థానికులు ఆవేదన



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. డివిజన్ పరిధిలోని ప్రేంనగర్, ఆనంద్‌నగర్ కాలనీ, ఓల్డ్‌సుల్తాన్‌నగర్ బస్తీలలో గల విద్యుత్ స్తంభాలకు ఉన్న నెట్‌వర్క్‌తో పాటు అక్కడ ఉన్న నెట్, కేబుల్ వైర్లను విద్యుత్ శాఖ సిబ్బంది మంగళవారం తొలగించారు. ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారులను స్థానికులు ప్రశ్నించగా విద్యుత్ సరఫరాపై ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి మరమత్తులు చేపడుతున్న క్రమంలో సిబ్బందికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు పరిష్కారాం చూపాలన్న ఉద్దేశంతో ఉన్నతిధికారులు 3 నెలల క్రితం సంబంధిత కంపనీలకు సమాచారం అంధించి స్తంభాలకు 15 అడుగుల క్రిందకు ఉన్న తమతమ వైర్లను తొలగించాలని ఆదేశాలు ఇచ్చారు. ఎలాంటి స్పందన లేకపోవడంతో సీఎండీ ముషరఫ్ అలాగే ఉన్నత అధికారులు పరిశీలించి నిబంధనలను పాటించకుండా ఏర్పాటు చేసిన వైర్లను తొలగించాలని ఆదేశించిన మేరకు ఈ తొలగింపు కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీఈ ప్రభాకర్, ఆపరేషన్స్ డైరెక్టర్ నర్సింహులు, ఎస్‌సీ కరుణాకర్, డీఈ భీమా నాయక్, ఏడిఈ వంశీ కృష్ణ , ఏఈ తబ్రేజ్ , సిబ్బంది పాల్గొన్నారు.

అకస్మత్తుగా నెట్ వైర్లు తొలగాంచారు

ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఇలా నెట్‌వర్క్, నెట్ వైర్లు తొలంగించడం ఏమిటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపినీలకు సమాచారం ఇచ్చామని చెప్తున్నారు అలాగే మాకు సమాచారం ఇచ్చి ఉంటే ఇతర ఏర్పాట్లు చేసుకునే వారిమని వర్క్‌ఫ్రం హోం ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.

# లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ ..



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. డివిజన్ లో మరింత మంది ప్రభుత్వ సహాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. మంగళవారం డివిజన్ కు చెందిన ఇద్దరు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకోవడం సంతోషకరమని అన్నారు.

# అక్రమ అరెస్టులు, గృహ నిర్బంధాలు మందిర నిర్మాణాన్ని అడ్డుకోలేవు : వీ. హెచ్. పి

▶▶ ముస్లిం మెప్పుకోసం హిందూ మందిరాల ధ్వంసం ▶▶ పోలీసులను ముందు పెట్టి భయ బ్రాంతులు సృష్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ▶▶ అక్రమ కేసులు, అరెస్టులతో ఉద్యమం ఆగదు ▶▶ రెట్టింపు ఉత్సాహంతో ఉద్యమించి మందిరం నిర్మించి తీరుతాం ▶▶ హిందువుల మనోభావాలు గౌరవించి మందిరం నిర్మించి తీరాల్సిందే..! ▶▶ తరతరాలుగా పూజలు అందుకుంటున్న పెద్దమ్మతల్లి విగ్రహాన్ని, మందిరాన్ని ధ్వంసం చేసిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి ▶▶ సెక్యులరిజం అంటే హిందుత్వాన్ని తొక్కిపెట్టడమేనా..? ▶▶ నిజాం వారసత్వాన్ని అందుకొని హిందువులపై దాడులకు దిగితే తగిన బుద్ధి చెప్పక తప్పదు..!



సోమాజిగూడ/మేజర్ న్యూస్:పోలీసులను అడ్డం పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం హిందూ వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సహ కార్యదర్శి చింతల వెంకన్న, రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, ధర్మ ప్రసార్ రాష్ట్ర కోకన్వీనర్ సుభాష్ చందర్ విమర్శించారు. ముస్లింల మెప్పు కోసం హిందూ మందిరాలను ధ్వంసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం తెల్లవారుజాము నుంచే రాష్ట్రవ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, భారతీయ జనతా పార్టీ నాయకుల అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు కొనసాగాయి. మంగళవారం రోజు బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీ పెద్దమ్మ మందిరం దగ్గర కుంకుమార్చన నిర్వహించాలని చేపట్టిన కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేశారు. అటువైపు వెళ్లేందుకు ప్రయత్నం చేసిన ప్రతి ఒక్కరిని అరెస్టు చేసి కారా?నా, బోయిన్పల్లి తదితర పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ చర్యలను విశ్వహిందూ పరిషత్ నాయకులు తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం సాయంత్రం ఓ ప్రకటన విడుదల చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ స్వస్తి చెప్పాలని డిమాండ్ చేశారు. పెద్దమ్మ తల్లి మందిరం నిర్మించి, హిందువుల మనోభావాలు గౌరవించాల్సిందే నని పట్టుబట్టారు. మందిరం నిర్మించే వరకు పోరాటం ఆగదు అని తేల్చి చెప్పారు.

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని జిల్లా కేంద్రాల్లో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ,భారతీయ జనతా పార్టీ నాయకులను పోలీసులు అరెస్టు చేయడం, గృహాల్లో నిర్బంధించడం వంటి చర్యలను తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం నిజాం నిరంకుశ పాలనకు తిరతిస్తున్నదని దానిని హిందూ సమాజం ఒప్పుకోదని హెచ్చరించారు. బడుగుల పండుగ అయిన బోనాల ఉత్సవాలకు ప్రత్యేకంగా నిలిచే పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని ధ్వంసం చేయడం హిందువుల మనోభావాలపై దాడి చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు తో సహా నాయకులందరినీ అరెస్టు చేసి పెద్దమ్మ తల్లి పూజకు దూరం చేసిన కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతామని విశ్వహిందూ పరిషత్ నాయకులు హెచ్చరించారు. రాబోవు రోజులలో రెట్టింపు స్థాయిలో ముందుకు వెళ్లి మందిరాన్ని నిర్మించి తీరుతామని స్పష్టం చేశారు. సెక్యులరిజం పేరుతో హిందూ సమాజాన్ని తొక్కి పెట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని రాష్ట్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు.

పెద్దమ్మ తల్లి పరిసర ప్రాంతాలకు ఎవరిని అనుమతించకుండా దాదాపు 1200 మంది పోలీసులను మోహరించడం నిజాం పరిపాలనకు నిదర్శనం అన్నారు. దాదాపు 2000 మంది బజరంగ్దళ్ కార్యకర్తలను అరెస్టు చేసేదాకా వదలమని పోలీసులు హెచ్చరించడం దుర్మార్గమని నాయకులు తీవ్రంగా ఖండించారు.

రాష్ట్రంలో ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రధాన పీఠ వేస్తున్నారని, అదే సమయంలో హిందువుల మనోభావాలను పూర్తిగా విస్మరిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ తీరును విశ్వహిందూ పరిషత్ నేతలు తప్పు పట్టారు.

తరతరాలుగా పూజలందుకుంటున్న పెద్దమ్మతల్లి విగ్రహాన్ని అపవిత్రం చేసి, మందిరాన్ని ధ్వంసం చేసి , హిందువులపై ఘోరమైన కేసులు నమోదు చేయడం , లాఠీచార్జ్ చేయడం, మహిళలను చితకబాదడం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు. అమ్మవారి విగ్రహాన్ని అపవిత్రం చేసి, విగ్రహాన్ని తరలించి, మందిరాన్ని ధ్వంసం చేసిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల మాదిరి హిందూ నాయకులపై అనేక సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, భయభ్రాంతులకు గురి చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని వారు హెచ్చరించారు. నిర్బంధాలు, దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు అన్నింటిని ఎదుర్కొని.. పెద్దమ్మతల్లి పవిత్రతను కాపాడి భవ్యమైన మందిర నిర్మాణం నిర్మాణం సాధించి తీరుతామని స్పష్టం చేశారు. అరెస్టులు, అక్రమ కేసులు తమకు కొత్త కాదని.. లక్ష్యం చేరే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని విశ్వహిందూ పరిషత్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# మాదాపూర్‌లో ఏఐ ఆధారిత ఎలక్ట్రిక్ 'థింక్స్' ద్విచక్ర వాహనం ఆవిష్కరణ

మాదాపూర్ మేజర్ న్యూస్ : భారతదేశ ప్రముఖ టెక్నాలజీ సంస్థ పీపుల్ టెక్ ఎంటర్‌ప్రైజ్ తమ ఆధునిక వేదిక మాస్ లో భాగంగా ఏఐ ఆధారిత ఎలక్ట్రిక్ రెండు చక్రాల వాహనం థింక్స్ ను అధికారికంగా ఆవిష్కరించింది. ఈ ప్రాజెక్టు కోసం రూ.800 కోట్ల పెట్టుబడిని అంచనా వేస్తూ, వచ్చే ఐదు సంవత్సరాల్లో 1,000కు పైగా మెషిన్ లెర్నింగ్ ఆపరేషన్స్ ఉద్యోగాలు, 400 ఇన్ఫోటైన్మెంట్ డెవలప్‌మెంట్ ఉద్యోగాలు, అలాగే బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఆర్అండ్‌డీ సహా) విభాగంలో 200 కొత్త ఉద్యోగాలను సృష్టించనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే మాధాపూర్‌లో ఆర్అండ్‌డీ సెంటర్ మరియు థింక్స్ ఎక్స్‌పీరియన్స్ కేంద్రం ఏర్పాటు చేసి, ప్రారంభంగా 100 మందిని నియమించారు. ప్రోటోటైప్ మోడల్ ఇప్పటికే సిద్ధంగా ఉండగా, దాని పనితీరు, డిజైన్ మరియు సామర్థ్యాన్ని పరీక్షించి మూల్యాంకనం చేస్తున్నారు. తయారీ యూనిట్ కోసం హైదరాబాద్ పరిసర ప్రాంతాలను గుర్తించగా, 2026 చివరి నాటికి యూనిట్‌ను పూర్తి చేసి, 2027లో ఉత్పత్తిని ప్రారంభించాలన్న లక్ష్యంతో ఉన్నారు. "థింక్స్‌తో మేము కేవలం ఒక వాహనాన్ని కాకుండా, ఒక ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నాం. మాస్ భారత రవాణా రంగాన్ని మార్చేస్తుంది. ఇది దేశంలోనే తొలి సంపూర్ణ ఏఐ సమగ్రీకరించిన మొబిలిటీ విప్లవం" అని పీపుల్ టెక్ ఎంటర్‌ప్రైజ్ వ్యవస్థాపకుడు, సీఈఓ టి.జి. విశ్వ ప్రసాద్ తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన బ్రాండ్ ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్ కామర్స్, లెజిస్లేటివ్ అఫైర్స్ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీస్, కామర్స్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్, అలాగే ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లైస్, ఫుడ్ కన్స్యూమర్ అఫైర్స్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరయ్యారు. భారతీయ రవాణా సవాళ్లను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన థింక్స్, గిగ్ వర్కర్లు, డెలివరీ ప్రొఫెషనల్స్, రోజువారీ ప్రయాణికుల కోసం సబ్‌స్క్రిప్షన్ మోడల్‌లో అందుబాటులోకి రానుంది. వివిధ భూభాగాలకు సరిపోయే మన్నికైన, స్మార్ట్ డిజైన్‌తో, భవిష్యత్‌కు సిద్ధమైన స్థిరమైన మొబిలిటీ పరిష్కారాలను అందించడమే సంస్థ లక్ష్యం.




# భారత ప్రజల వద్దకు రస్నా, ఐకానిక్ బ్రాండ్ జంపిన్

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వదేశీ ఉద్యమం" పిలుపుకు ప్రతిస్పందనగా - జంపిన్ ద్వారా ఆర్ టి డి మార్కెట్‌లో రూ.1000 కోట్ల వాటా లక్ష్యంగా పెట్టుకున్న రస్నా




హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశపు అతిపెద్ద ఇన్‌స్టంట్ బీవరేజెస్ తయారీదారు రస్నా ప్రైవేట్ లిమిటెడ్, జంపిన్ పేరుతో 100% స్వదేశీ రెడీ టు డ్రింక్ ఫల రసాన్ని దేశవ్యాప్తంగా విడుదల చేసింది. భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ లాంచ్ జరిగింది. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వదేశీ ఉద్యమం" పిలుపుకు ప్రతిస్పందనగా సాగింది. లాంచ్ సందర్భంగా రస్నా గ్రూప్ ఛైర్మన్ పీరుజీ ఖంబట్టా మాట్లాడుతూ, జంపిన్ స్వదేశీ ఉత్పత్తుల శక్తిని చూపించే మోడల్. ఇది భారతీయ రైతులు, ఎంఎస్ఎంఈఎస్ మరియు లోకల్ సప్లయ్ చైన్లకు మద్దతు ఇస్తుంది" అన్నారు. జంపిన్ మామిడిపండు, కమలా, లిచీ మరియు మిక్స్‌డ్ ఫ్రూట్ వంటి రుచులలో లభిస్తుంది. ఇది 10 విటమిన్లతో శక్తివంతం చేయబడింది మరియు తక్కువ చక్కెర (కేవలం 7 గ్రాములు) కలిగి ఉంది. ధరలు రూ.10 నుండి రూ.85 వరకు లభించడమే కాకుండా, జంపిన్ దేశంలోని ఏ కోణంలోనైనా అందుబాటులో ఉంటుంది.ఇది జెనరేషన్ జెడ్ కి తగిన విధంగా, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని విటమిన్ ఫోర్టిఫికేషన్, ప్రొటీన్లు మరియు మిల్క్ ఆధారిత పదార్థాలతో భవిష్యత్తులో మరింత విలువను జోడించేందుకు సంస్థ సన్నద్ధమవుతోంది.

## అక్రమ అరెస్తులతో హిందువుల గొంతు నొక్కలేరు : కార్పొరేటర్ శ్రవణ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బంజారా హిల్స్‌లో సామూహిక కుంకుమార్చన కార్యక్రమా నికి వెళ్లకుండా మల్కాజిగిరి పోలీసులు మంగళవారం కార్పొరేటర్ శ్రవణ్ ను ఆర్ కె నగర్ లో తన నివాసంలో ముందస్తు అరెస్ట్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తెలంగాణలో వరుసగా హిందూ దేవా లయాలపై దాడులు జరుగుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు నోరు మెదపటం లేదని ప్రశ్నించారు. ఇది పిరికి పంద చర్యగా ఆయన అభివర్ణించారు.బంజారా హిల్స్ లో ప్రభుత్వ భూమిలో ఉన్న దేవాల యాన్ని కూల కొట్టడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ స్థలాన్ని ప్రైవేట్ వారికి అమ్మే బదు లు, ప్రభుత్వం దేవాలయానికి భూమి ఇస్తే మార్కెట్ ధర ప్రభుత్వానికి ఇస్తా మన్నారు. కార్పొరేటర్ శ్రవణ్ అభ్యర్థన మేర కు శివపురిలోని తన క్యాంపు కార్యాలయం లో కూర్చోడానికి పోలీసులు అనుమతి ఇవ్వ డంతో రోజువారి కార్యక్రమాలను ఇక్కడ నుంచే ఆయన కొనసాగించడం గమనార్హం.

## దేశవ్యాప్తంగా కిరాణా సభ్యులను శక్తివంతం చేయడమే లక్ష్యంగా ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ 'ఫ్రీడమ్ ఫెస్ట్ 2025' ప్రారంభం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతదేశ స్వదేశీ ఫ్లిప్‌కార్ట్ గ్రూప్‌కు చెందిన డిజిటల్ %దీ2దీ% మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్, తన వార్షిక 'ఫ్రీడమ్ ఫెస్ట్' ఈవెంట్‌ను ఈ ఏడాది ఆగస్టు 9 నుండి ఆగస్టు 15, 2025 వరకు దేశవ్యాప్తంగా సభ్యుల కోసం ప్రకటించింది. భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఫ్రీడమ్ ఫెస్ట్ 6000కు పైగా ఉత్పత్తులపై 79% వరకు అద్భుతమైన తగ్గింపులతో సభ్యులను సాధికారత కల్పించేందుకు ఈ ప్రత్యేక అవకాశాన్ని అందిస్తోంది.'ఆప్‌కీ ఆజాదీ, 'ఆప్‌కీ బచత్' అనే ట్యాగ్‌లైన్‌తో ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ వార్షిక 'ఫ్రీడమ్ ఫెస్ట్' సేల్ వినియోగదారులకు బడ్జెట్ ఫ్రెండ్లీ డీల్స్‌ను అందిస్తోంది. ఈ సేల్‌లో ?203కే ఎంపిక చేసిన ఉత్పత్తులు, ?899కే (గతంలో ?999) 12 నెలల సేవ్ ఈజీ ప్రోగ్రామ్‌లో చేరిక లేదా పునరుద్ధరణ, గడువు ముగిసిన సభ్యులకు ?2000 విలువైన కొనుగోళ్లపై క్యాష్‌బ్యాక్, అలాగే 12 నెలల సేవ్ ఈజీ లాయల్టీ ప్రోగ్రామ్ పునరుద్ధరణపై హామీ బహుమతి వంటి?న్ల ఆఫర్లు ఉన్నాయి. ఈ వార్షిక ఫ్లాగ్‌షిప్ ఈవెంట్ ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ స్టోర్‌లు మరియు మొబైల్ యాప్‌లో అందుబాటులో ఉంటుంది. ఈ సందర్భంగా దినకర్ ఐలవరపు, వైస్ ప్రెసిడెంట్, హెడ్, ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ ఇలా అన్నారు, "ఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని 'ఫ్రీడమ్ ఫెస్ట్'ను ప్రారంభించడంలో మేము ఎంతో ఆనందంగా ఉన్నాము. ఈ సేల్ మా భాగస్వాములకు ప్రాముఖ్యత కలిగిన ప్రయోజనాలను, మించిన పొదుపులను అందించడమే లక్ష్యంగా రూపొందించబడింది. గత సంవత్సరం కిరాణా సభ్యుల విశేష స్పందన మా నిబద్ధతను మరింత బలపరిచింది, వారిని శక్తివంతం చేయడంలో మా పాత్రను నిరూపించింది. ఈ సంవత్సరం, డిజిటల్ వాణిజ్యాన్ని ప్రోత్సహిస్తూ, వారి వ్యాపార పరిధిని విస్తరించేందుకు మేము మరింత సహకరించాలనుకుంటున్నాము. భారతదేశంలోని %దీ2దీ% ఈ-కామర్స్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం, చిన్న రిటైలర్లు వృద్ధి చెందేలా స్థిరమైన మార్గాన్ని రూపొందించడం పట్ల ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ నిబద్ధతగా ముందుకు కొనసాగుతుంది.

## పెట్టుబడిదారుల అవగాహన మహాసభ విజయవంతం

హైదరాబాద్ మేజర్ న్యూస్ : సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆధ్వర్యంలో, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ భాగస్వామ్యంతో 'సురక్షిత పెట్టుబడి స్థిరమైన భవిష్యత్తు వైపు' అనే అంశంతో విశాఖపట్నంలో ప్రాంతీయ పెట్టుబడిదారుల అవగాహన మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 800 మందికి పైగా పెట్టుబడిదారులు హాజరయ్యారు. వారిలో 70 శాతం మహిళలే కావడం విశేషం. ముఖ్య అతిథిగా హాజరైన సెబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. రామ్ మోహన్ రావు మాట్లాడుతూ, వేగంగా మారుతున్న మార్కెట్ పరిస్థితుల్లో సమగ్ర సమాచారం ఆధారంగా పెట్టుబడులు పెట్టడం అత్యంత అవసరం అని సూచించారు. మోసపూరిత పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎప్పుడూ సెబీ గుర్తింపు పొందిన మధ్యవర్తుల ద్వారా మాత్రమే లావాదేవీలు జరపాలని పిలుపునిచ్చారు. గౌరవ అతిథిగా విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. నిపుణుల సూచనలు ప్రధాన అంశాలు కార్యక్రమంలో "ఆర్థిక స్వాతంత్ర్యం కోసం వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ", "నూతన కాల సైబర్ మోసాలు నివారణ మార్గాలు", "పెట్టుబడిదారుల అవగాహన పరీక్ష %ు% తాజా మార్పులు", "ఆర్థిక ప్రణాళిక ద్వారా భవిష్యత్ భద్రత" వంటి అంశాలపై విస్తృత చర్చలు జరిగాయి. ఫైనాన్షియల్ క్విజ్, పెట్టుబడిదారుల మార్గదర్శక స్టాల్స్ ద్వారా పాల్గొనేవారి ఆసక్తి పెరిగింది. పెట్టుబడిదారుల పెరుగుదల గణాంకాలు

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడిదారుల సంఖ్య 2020లో 15.81 లక్షల నుండి 2025లో 51.37 లక్షలకు పెరిగింది. 2025 జూన్ నాటికి ఇది 53.72 లక్షలకు చేరింది. మహిళల పెట్టుబడిదారుల శాతం 2023లో 20.3 శాతం కాగా, 2026లో 23.5 శాతం కి పెరిగింది. సెబీ కట్టుబాటు ప్రజల్లో పెట్టుబడి అవగాహన పెంచడానికి సెబీ 'మోసాలను అరికట్టే ప్రచారాలు', మొబైల్ యాప్‌లు, ఆన్‌లైన్ ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలు వంటి పలు పద్ధతులను అమలు చేస్తోంది. విశాఖపట్నంలో నిర్వహించిన ఈ మహాసభ విజయవంతం కావడం, పెట్టుబడిదారుల భద్రతకు సెబీ తీసుకుంటున్న చురుకైన చర్యలకు నిదర్శనం.

# పేదలను ఆదుకోవడమే మానవత : మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : కష్టాలలో ఉన్న పేదలను ఆదుకోవడమే మానవత అని అదే మాధవసేవ అని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. 137 వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వాజ్ పేయి నగర్ కు చెందిన జ్యోతి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. వృద్ధురాలైన ఆమెకి రెండు కిడ్నీలు పాడై డయాలిసిస్ చికిత్స తీసుకుంటుంది. దీనికి తోడు పేదరికం శాపంగా మారింది. రోజు రోజుకు వైద్య ఖర్చులు పెరగుతుండటంతో ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటుంది. సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పిట్టల నాగరాజు మానవత్వంతో స్పందించా రు. బాధితురాలుకు తన వంతుగా రూ 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు చేతుల మీదుగా సంబంధిత పది వేల రూపాయలను బాధి తురాలుకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైనంత హన్మంతరావు మాట్లాడుతూ, పేద లను ఆదుకోవడంలో కాంగ్రెస్ నాయకుడు పిట్టల నాగరాజు ఎల్లప్పుడూ ముందు వరు సలో ఉంటారని కితాబిచ్చారు. గత కొన్ని సంవత్సరాలుగా తన సొంత డబ్బులు వెచ్చించి పిట్టల నాగరాజు చేస్తున్న సేవా కార్యక్రమాలను మైనంపల్లి అభినందించారు. ఇదే ఉత్సాహంతో ముందుకు వెళ్ళాలని, సేవా భావనతో ముందుకు వెళ్ళే వారికి ఎల్ల ప్పుడూ తన ఆశీస్సులు ఉంటాయని మైనం పల్లి హన్మంతరావు, నాగరాజు వెన్నుతట్టారు. కాంగ్రెస్ నేత పిట్టల నాగరాజు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని తాను నమ్ము తానని అన్నారు. నేను చేసే ప్రతి సేవ ఆ వెంకటేశ్వర స్వామియే నా చేత చేయిస్తు న్నాడని తెలిపారు.అందరూ బాగుండాలి, అందులో నేను ఉండాలని ఆయన ఆకాంక్షిం చారు. రానున్న రోజుల్లో ప్రజలకు మరింత సేవ చేసే అవకాశాన్ని తన దేవుడు మైనం పల్లి హన్మంతన్న కల్పిస్తారని పిట్టల నాగ రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, పీఎన్ ఆర్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆగ్నేయాసియాలో తొలి తుల్సా-ప్రో చికిత్సలు ప్రారంభించిన కిమ్స్

## శస్త్రచికిత్స లేకుండా ప్రోస్టేట్ క్యాన్సర్, ప్రోస్టేట్ పెరుగుదల సమస్యకు విప్లవాత్మక చికిత్స





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కిమ్స్‌లో మా రోగులకు ప్రపంచంలోని తాజా వైద్య విధానాలను చేరవేయడంలో కట్టుబడి ఉంది అని డాక్టర్ భాస్కర్ రావు అన్నారు. తుల్సా-ప్రోతో, ఇప్పుడు మేము ప్రోస్టేట్ చికిత్సలో సంపూర్ణ సేవలను అందిస్తున్నాం. ఇందులో సాంప్రదాయ శస్త్రచికిత్స, రేడియేషన్ థెరపీ, రోబోటిక్ విధానాలు, అలాగే ఇప్పుడు ఎటువంటి కోతలు అవసరం లేని చికిత్సలు ఒకే చోట లభిస్తాయి" అని తెలిపారు. తూర్పున ఫిలిప్పీన్స్ నుంచి పడమరలో టర్కీ వరకు వ్యాపించిన ప్రాంతంలో, తుల్సా-ప్రో అనే అత్యాధునిక పద్ధతితో స్థానిక ప్రోస్టేట్ క్యాన్సర్ మరియు ప్రోస్టేట్ పెరుగుదల సమస్యలతో బాధపడుతున్న రోగులను విజయవంతంగా చికిత్స చేసిన తొలి ఆసుపత్రిగా కిమ్స్ హాస్పిటల్స్ చారిత్రాత్మక మైలురాయిని సాధించింది.ఈ చికిత్స ను డే కేర్ విధానంలో నిర్వహించారు.ఇప్పటివరకు బహ్రెయిన్, దుబాయ్, మారిషస్‌లకు చెందిన ముగ్గురు విదేశీయులు సహా 13 మంది రోగులను విజయవంతంగా చికిత్స చేయడం ద్వారా, భారత వైద్య రంగంలో పెరుగుతున్న అంతర్జాతీయ ఖ్యాతి, వైద్య నైపుణ్య ప్రాముఖ్యతను కిమ్స్ ఆసుపత్రులు మరోసారి నిరూపించాయి.ప్రోస్టేట్ క్యాన్సర్, ప్రోస్టేట్ పెరుగుదల సమస్యలు ఇటీవలి కాలంలో పురుషుల్లో వేగంగా పెరుగుతున్నాయి. సాధారణంగా వీటి కోసం క్లిష్టమైన శస్త్రచికిత్సలు అవసరమవుతాయి. అయితే, ఒక ముఖ్యమైన పురోగతిగా కిమ్స్ ఆసుపత్రులు తుల్సా-ప్రో (ట్రాన్స్‌యూరేథ్రల్ అల్ట్రాసౌండ్ అబ్లేషన్ (ప్రోస్టేట్) సిస్టమ్‌ను పరిచయం చేశాయి. ఇది విప్లవాత్మకమైన ఎంఆర్ఐ మార్గదర్శకత్వం కలిగిన అల్ట్రాసౌండ్ ఆధారిత చికిత్సా విధానం. ఈ చికత్స ద్వారా ఎటువంటి కోతలు, కుట్లు అవసరం లేకుండా ఆస్పత్రిలో ఎక్కువ రోజులు ఉండాల్సిన అవసరం ఉండదు. భారతదేశంలోనే కాకుండా మొత్తం ఆగ్నేయాసియాలో ఇదే మొట్టమొదటిగా నిలిచింది.మంగళవారం కిమ్స్ ఆసుపత్రుల ఛైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బొల్లినేని భాస్కర్ రావు ఈ అత్యాధునిక పరికరాన్ని ప్రారంభించారు. ఇటువంటి ప్రపంచ స్థాయి సాంకేతికతను భారతదేశానికి పరిచయం చేయడంలో తాము గర్వంగా భావిస్తున్నట్టు ఆయన తెలిపారు. అత్యంత ప్రమాద స్థితిలో ఉన్న రోగులకు అందించే వైద్య నైపుణ్యం, సేవల ప్రయోజనాలను కిమ్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సంబిత్ సాహు వివరించారు.ఈ శస్త్రచికిత్స రహిత విధానం, గతంలో స్ట్రోక్, గుండె ఆపరేషన్లు చేయించుకున్నవారికి, థైరాయిడ్ సమస్యలు లేదా అరుదైన రక్త గ్రూపులు ఉన్న వారికి ప్రత్యేక ప్రయోజనకరంగా ఉంటుంది.

# ముఖ్యమంత్రి అమీర్‌పేట్ పర్యటన ఎన్నికల స్టంట్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కురుస్తున్న వర్షాలకు నగరం లో నాలాలు బాగు చేయాలని, భాదితులను ఆదుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రాబలే ప్రమాదం ఉన్నందున తగిన జాగ్రత్తలు ప్రభుత్వం తీసుకోవాలని మంగళవారం బషీర్ బాగ్ లోని , ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కార్యాలయం లో పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ , మాజీ కన్వీనర్ బుర్రా రాములు గౌడ్, రాష్ట్ర నాయకులు విజయ ముల్లంగి, రాష్ట్ర మహిళా నాయకురాలు యమునా నర్సింగ్ గౌడ్ , రాష్ట్ర నాయకులు దర్శనం రమేష్, మామిడి శెట్టి శివాజీ లు పాల్గొని మీడియా మిత్రులతో మాట్లాడారు.వర్షాల తర్వాత చాలామంది రోగాల బారిన పడుతున్నారు వెంటనే యుద్ధ ప్రాతిపదికన వారికి సరియైన వైద్య సదుపాయం ప్రభుత్వం కల్పించాలి ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ కన్వీనర్ రెడ్డి సుధాకర్ గ మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు హైదరాబాద్ మొత్తం జలది గ్బంధంలో ఉంటే ముఖ్యమంత్రి కేవలం అమీర్పేట్ లో మాత్రమే పర్యటించడం , జూబ్లీహిల్స్ ఎన్నికల స్టంట్ మాత్రమే అని ఎద్దేవా చేశారు. దీనికి భాధ్యత వహించి హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.మాజీ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర రాము గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఢిల్లీకి పోతే అప్పు పుట్టడం లేదు ,ఎవరు నన్ను నమ్మడం లేదనీ తానే స్వయంగా చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. యువజన నాయకులు విజయ్ మల్లంగి మాట్లాడుతూ హైదరాబాద్ ప్రజలు టాక్స్ రూపంలో చాలా డబ్బులు ప్రభుత్వానికి చెల్లిస్తున్న రోడ్లన్నీ గుంతల మయమై దైర్య పరిస్థితిలో ఉన్నాయి, వీటి బారిన పడి ఏ నిమిషానైనా ప్రాణ నష్టం జరిగే ఆస్కారం ఉంది. వెంటనే రోడ్లను మరమ్మత్తు చేయించి వాహనదారులకు ఎలాంటి కష్టాలు లేకుండా చూడాలనీ డిమాండ్ చేశారు.

# యూనియన్ ఎంఎఫ్ 'డైవర్సిఫైడ్ ఈక్విటీ' ఫండ్ ఆవిష్కరణ



హైదరాబాద్ మేజర్ న్యూస్ : యూనియన్ మ్యూచువల్ ఫండ్ తన తాజా ఈక్విటీ ఉత్పత్తి యూనియన్ డైవర్సిఫైడ్ ఈక్విటీ ఆల్ క్యాప్ యాక్టివ్ ఎఫ్ఒఎఫ్ను అధికారికంగా ప్రారంభించింది. లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్ విభాగాల్లో ఒకే ఫండ్ ద్వారా డైనమిక్ కేటాయింపును అందించేందుకు రూపొందించిన ఈ పథకం, పెట్టుబడిదారులకు మార్కెట్ పరిస్థితులు ఎలా ఉన్నా సరళమైన, సమగ్ర ఈక్విటీ పరిష్కారాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఫార్చ్యూన్ ఇండియా నివేదిక ప్రకారం, భారతదేశంలో ఈక్విటీ వ్యాప్తి ఇంకా 8 శాతం వద్దనే ఉండగా, చైనా (15%-%2 శాతం ), అమెరికా (45%-%50 శాతం), జపాన్ (55%-%60 శాతం ) వంటి దేశాలతో పోలిస్తే ఇది చాలా తక్కువ. మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ విస్తృత వృద్ధి సాధించినప్పటికీ, దేశవ్యాప్తంగా మదుపరుల సంఖ్య సుమారు 5.53 కోట్లకు పరిమితమై ఉండటంతో, కొత్త మదుపరులకు సులభమైన, పన్ను ప్రయోజనాలతో కూడిన విస్తృత పరిష్కారాల అవసరం పెరుగుతున్నది.

యూనియన్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ సీఈఓ మధు నాయర్ మాట్లాడుతూ, "చాలా మంది మదుపరులు సరైన సమయంలో సరైన మార్కెట్ క్యాప్ విభాగంలో ఎంత కేటాయించాలో నిర్ణయించడంలో, అలాగే ఫండ్ల మధ్య మారేటప్పుడు పన్ను చిక్కులను ఎదుర్కోవడంలో ఇబ్బంది పడుతున్నారు. ఈ ఫండ్ ఆఫ్ ఫండ్ పద్ధతి, ఈ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తూ ఈక్విటీ ఫండ్ పన్ను ప్రయోజనాలను అందిస్తుంది" అని తెలిపారు. ఈ పథకం యూనియన్ మ్యూచువల్ ఫండ్ రూపొందించిన ప్రత్యేక యాంకర్ ఎక్స్‌ప్లోరర్ ఫ్రేమ్‌వర్క్పై ఆధారపడి ఉంటుంది. ఇందులో యాంకర్ ఫండ్లు మధ్యస్థం నుండి దీర్ఘకాలిక వ్యూహాత్మక దృక్పథాన్ని సూచిస్తే, ఎక్స్‌ప్లోరర్ ఫండ్లు తక్షణం నుండి మధ్యకాలంలో లభించే అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా ఎంపిక అవుతాయి. యూనియన్ ఎఎంసీ సీఐఓ హర్షద్ పట్వర్ధన్ మాట్లాడుతూ, "మా యాంకర్ ఎక్స్‌ప్లోరర్ మోడల్, పెట్టుబడిదారులకు మార్కెట్ క్యాప్‌లన్నింటిలో విస్తృత బహిర్గతం కల్పించడంతో పాటు, సమయం మరియు కేటాయింపులను ఫండ్ మేనేజర్ చురుకుగా నిర్వహించే వీలును కల్పిస్తుంది" అని తెలిపారు. యూనియన్ డైవర్సిఫైడ్ ఈక్విటీ ఆల్ క్యాప్ యాక్టివ్ ఎఫ్ఒఎఫ్ కోసం కొత్త ఫండ్ ఆఫర్ సెప్టెంబర్ 1, 2025 నుంచి ప్రారంభమై సెప్టెంబర్ 15, 2025 వరకు కొనసాగుతుంది. కేటాయింపు జరిగిన ఐదు పని దినాలలోపు ఈ పథకం తిరిగి తెరవబడుతుంది.

# సీఎస్ఈలో డాక్టర్ వై.శ్రావణిదేవికి పీహెచ్‌డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) విభాగం పరిశోధక విద్యార్థిని యర్రారపు శ్రావణిదేవి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'డేటా ఆగ్మెంటేషన్, ట్రాన్స్ఫర్ లెర్నింగ్ టెక్నిక్ లను ఉపయోగించి రెటీనా ఇమేజ్ సింథసిస్, వర్గీకరణ 'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఆమె పరిశోధన వైద్య చిత్ర విశ్లేషణ రంగానికి, ముఖ్యంగా నేత్ర వైద్యంలో గణనీయమైన సహకారాన్ని అందిస్తోంది.

ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. ఫణికుమార్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.

డాక్టర్ శ్రావణిదేవి ఒక వినూత్నమైన, లోతైన అభ్యాస చట్రాన్ని అభివృద్ధి చేయడం ద్వారా పరిమిత డేటాసెట్లు, అసమతుల్య తరగతి పంపిణీలు, అధిక-డైమెన్షనల్ ఇమేజ్ ఫీచర్లు వంటి ఆటోమేటెడ్ రెటీనా వ్యాధి నిర్ధారణలో కీలక సవాళ్లను పరిష్కరించినట్టు తెలియజేశారు.

ఆమె అధ్యయనం డిసీజీఏఎన్,విఏఈ లను కలిపి అధిక నాణ్యత సింథటిక్ రెటీనా చిత్రాలను రూపొందించడానికి ద్వంద్వ నమూనా డేటా ఆగ్మెంటేషన్ వ్యూహాన్ని ప్రవేశపెట్టడమే గాక, వర్గీకరణ నమూనాల పనితీరును గణనీయంగా మెరుగుపరచిందన్నారు. బదిలీ అభ్యాస నమూనాలను ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల నుంచి వాస్తవ ప్రపంచ క్లినికల్ డేటాసెట్లను ఉపయోగించి శిక్షణ పొందడమే గాక, ధృవీకరించినట్టు తెలిపారు. వినియోగదారు స్నేహపూర్వక స్ట్రీమ్ లిట్ ఆధారిత వెబ్ ఇంటర్ ఫేస్ కూడా అభివృద్ధి చేసి, ఇది వైద్యులు వినియోగించే సమయంలో సంభాషించడానికి కూడా వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ అధ్యయనం డయాబెటిక్ రెటినోపతి, గ్లాకోమా వంటి వ్యాధులకు రోగ నిర్ధారణ ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడంలో సింథటిక్ డేటా యొక్క సామర్థ్యాన్ని ప్రదర్శించడమే గాక, క్లినికల్ స్కేలబిలిటీ, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులతో ఏకీకరణ, నైతిక కృత్రిమ మేధస్సు (ఏఐ) అప్లికేషన్లకు కూడా మార్గం సుగమం చేస్తుందని వివరించారు.

గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు డాక్టర్ శ్రావణిదేవిని ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సూక్ష్మ చిన్న మధ్య తరహా రుణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి : కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః సూక్ష్మ,చిన్నమధ్య తరహా రుణాలకు ఏక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలని,రుణాల మంజూరులో బ్యాంకులు ముందుండాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన డి.సి.సి.,డి.ఎల్.ఆర్.సి. సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఏక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యా రుణాలకుకూడ తగిన ప్రాధాన్యత చూపాలని,మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. కోటి మహిళలకు కోటీశ్వరులుగా చేయాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని, కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం విధి విధానాలు సంబంధిత శాఖ ద్వారా మత్స్యకారులకు అవగాహన కల్పించాలన్నారు. పి.ఎం. విశ్వ కర్మ,పి.ఎం. స్వనిధి, ముద్రా,స్టాండ్ ఆప్ ఇండియా రుణాలను ఏక్కువ మందికి అందేలా చూడాలన్నారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 2025-26 ప్రకారం వివిధ రంగాల్లో రూ.420682.07కోట్లు రుణాల లక్ష్యం ఉండగా, మొదటి త్రైమాసంలోనే రూ.147528.83కోట్లు రుణాలను ఇవ్వడం జరిగిందని,ఇందులో ఎం.ఎస్.ఎం.ఈ. రుణాల లక్ష్యం రూ.115649.26 కోట్లు ఉండగా,రూ.36779.17కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రాధాన్యత రంగ రుణాల లక్ష్యం రూ.121798.10కోట్లు ఉండగా, రూ.41585.36కోట్లు మంజూరు చేయడం జరిగిందని,ప్రణాళిక ప్రకారం రుణాలు మంజూరు చేయుచున్నందునందుకు బ్యాంకర్స్‌ని అభినందిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ సమావేశంలో ఎల్.డి.ఓ. ఆర్.బి.ఐ. లక్ష్మి శ్రావ్య,డి.డి.ఎం. నాబార్డ్ హర్ష రఘురాం,ఎల్.డి.ఎం. నరసింహామూర్తి, వివిధ వాణిజ్య సహకార ,ఆర్.బి.ఐ. బ్యాంకుల కంట్రోలర్స్,జి.ఎం. ఇండస్ట్రీ పవన్‌కుమార్,జిల్లా సంక్షేమ అధికారులు జి. ఆశన్న,కోటాజీ, జి. ప్రవీణ్‌కుమార్, డా. రమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ జాతీయతను చాటేందుకు ముందుకు రావాలి : ప్రసాద్ రాజు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేందుకు ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరవేయడం ఎంతో ప్రతిష్టాత్మకమని, అందుకు ప్రతి ఒక్కరూ జాతీయతను చాటేందుకు ముందుకు రావాలని, జాతీయ సమైక్యత భావాన్ని పెంపొందించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని బాచుపల్లి అధ్యక్షులు ఎన్ ప్రసాద్ రాజు తెలియజేసారు. మంగళవారం బాచుపల్లి భాజపా ఆధ్వర్యంలో 21 డివిజన్ డబల్ బెడ్ రూమ్ 4 బ్లాక్ క్వాటర్స్ సముదాయంలో తిరంగ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. భారత జాతీయ తిరంగా జెండాలలతో ర్యాలీ డబల్ బెడ్ క్వాటర్స్ మధ్య ర్యాలీ సాగింది. వివిధ కాలనీల ప్రజలు భాజపా శ్రేణులు దేశభక్తి నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో భాజపా బాచుపల్లి అధ్యక్షులు ఎన్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ భారత దేశం 79 సంవత్సరాల స్వతంత్ర అభియాన్ ఉత్సవాలలో భాగంగా ఈ తిరంగా ర్యాలీ జరపడం దేశ ఐక్యత, సమగ్రతకు చిహ్నం అని అన్నారు. దేశం



కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరూ జాతీయతను చాటేందుకు ముందుకు వచ్చి ప్రతి డివిజన్ లో హర్ ఘర్ తిరంగా యాత్ర, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు భాజపా నాయకులు కార్యకర్తలు జాతీయవాదులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం... విద్యార్థులకు శాపం : బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి ఏనుగు సుదర్శన్‌రెడ్డి



జవహర్ నగర్, మేజర్న్యూస్ః వరుసగా కురుస్తున్న వర్షాలతో రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. పధాన రోడ్లు గుంతలమయంగా మారడంతో ప్రజలు, వాహనదారులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని బాలాజీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధాన ద్వారం వద్ద మురుగు నీరు నిలిచచిపోవడంతో విద్యార్థులుఉఉ పాఠశాలలోకి వెళ్లలేకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. రోజులు గడుస్తున్న కమిషనర్, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో పట్టణ ప్రజలు కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి ఎనుగు సుదర్శన్‌రెడ్డి స్థానిక ఆపార్టీ నాయకులతో కలిసి పాఠశాలను సందర్శించి గేటు ముందు వర్షం నీరుతో మురుగు నిలిచిన ప్రాంతాన్ని పరిశీలించారు. స్థానిక నాయకులతో కలిసి ఆయన శ్రమదానం చేశారు. పార చేత బట్టి నీరు పోయేదుకు కాలువ తీసి తానే గుంతలోకి దిగి

- అధికారులను ఫోన్‌లో ప్రశ్నించిన ఇంచార్జి సుదర్శన్‌రెడ్డి
- గుంతలోకి దిగి బ్లీచింగ్ పౌడర్ చల్లిన ఇంచార్జి
- పార చేత బట్టి, విద్యార్థులకు దారి చూపిన సుదర్శన్‌రెడ్డి

స్వయంగా తన చేతులతో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. పెద్ద గుంతగా ఉండడంతో విద్యార్థులు బయట నుంచి పాఠశాలకు, లోపల నుంచి బయటకు రాలేని విధంగా నీరు నిలిచిన అధికారులు పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ వసంతకు ఫోన్ చేసి సమస్యను ఎందుకు పరిష్కరించడంలేరని ప్రశ్నించారు. పాఠశాల వద్ద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన కూడా సమస్యలను పరిష్కరించకుండా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని నిలదిశారు. వెంటనే పరిష్కరించకుంటే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని , శాశ్వత పరిష్కారం చేపట్టాలని పేర్కోన్నారు. ఈసందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తివవిఫలం చేందిందన్నారు. మాటల మాంత్రికుడు ఎమ్మెల్యే మల్లారెడ్డికి ఈప్రాంత సమస్యలు కనిపించడంలేదాని మండిపడ్డారు. విద్యార్థులంటే చిన్న చూపా అని, వారికే ఓటు హక్కు ఉండదనే కారణంతో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. జవహర్ నగర్ గుండేఖాయ అంటున్న మల్లారెడ్డికి ఈసమస్యలు పరిష్కరించకపోతే ప్రజలు తిరగబడే రోజులు వస్తాయని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు కోమాకుల రాజు, వేపుల సన్ని, కుర్ర పుణ్యారాజు, మరాటి బాబు, ముచ్చర్ల యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, రంగుల శంకర్, మహేష్‌గౌడ్, శివప్రసాద్, లక్ష్మిరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.





## మయూరి నగర్ కాలనీ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా నియమితులైన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని తన నివాసంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ మయూరి నగర్ కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కలిదిండి వెంకట రామరాజు, ఉపాధ్యక్షురాలు బొడ్డు రాధాదేవి,ఉపాధ్యక్షుడు కొండపల్లి హరికృష్ణ ,జనరల్ సెక్రటరీ మండెపూడి కిషోర్ కుమార్,జాయింట్ సెక్రటరీ గజ్జల వెంకట రమణా రెడ్డి,జాయింట్ సెక్రటరీ మూరకొండ గోపాల్ రెడ్డి,కోశాధికారి మొల్లేటి నాగరాజు,కార్యనిర్వాహక సభ్యులు ఎన్.అఖిల,ఎం.వర లక్ష్మి,ఫ్రాన్సిస్ సౌ రెడ్డి యెన్నం,గుమ్మడి వేణు గోపాల్ రావు,కృష్ణ కుమార్ పాటిబండ,గంగిశెట్టి సచిన్ కుమార్ ,కాసుల వెంకట నరసయ్య ,సారెడ్డి అమరనాథ్ రెడ్డి,మహమ్మద్ జానీ బాషా షేక్,జి. రఘు రామరాజు,ఎన్ నాగరాజు,%చీఎం% కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రతిపక్షం, కుత్బుల్లాపూర్, ఆగస్టు 12 : శ్రీ ఎల్లమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఆకాంక్షించారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి 8వ వార్డు చంద్ర శేఖర్ రెడ్డి నగర్ శ్రీ ఎల్లమ్మ తల్లి కల్యాణం బోనాల జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణ మాస బోనాల జాతర, కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, మునిసిపల్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, నాయకులు కోల వేరేశం, వేణు గౌడ్, ఆకుల అశోక్, బాలకృష్ణ, కృష్ణ, లింగం గౌడ్, ఆనంద్, సాయి, అశోక్ గౌడ్, శ్రీనివాస్, రాము, జలంధర్, రాజ్ కుమార్, మునిసిప్పల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ ఆనబోయిన శ్రీకాంత్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# చందానగర్ ఖజానా ఖజానా జువెలర్స్‌లో దొంగల బీభత్సం...

## వివరాలు వెల్లడించిన సీపీ అవినాష్ మొహంతి.... వెండి మాత్రమే ఎత్తుకెళ్లారు

## అసిస్టెంట్ మేనేజర్ సతీష్‌పై కాల్పులు

## సీసీటీవీ ఫుటేజీలను విడుదల చేసిన పోలీసులు






చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ లో దొంగలు రెచ్చిపోయారు. ప్రముఖ నగల దుకాణం ఖజానా జువెలర్స్ లో దొంగలు దోపిడీకి యత్నించారు. దొంగతనానికి పాల్పడుతున్న సమయంలో అడ్డుకున్న సిబ్బందిపై దాడి చేయడమే కాకుండా, కాల్పులు కూడా జరిపారు. ఈ కాల్పుల్లో సిబ్బందికి గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు రంగప్రవేశం చేయడంతో దొంగలు పారిపోయారు. పరారైన దొంగల కోసం పోలీసులు గాలిస్తున్నారు.ఈ ఘటనపై సైబరాబాద్ సిపి అవినాశ్ మహంతి వివరణ ఇచ్చారు. ఉదయం 10.30 కి ఆరుగురు దుండగులు ఖజానా జెవెల్లర్స్ షోరూం లోపలికి వచ్చారని.. ఒక దుండగుడు ముందు షోరూం లోకి వచ్చి (రెక్కీ నిర్వహించి) వెళ్ళినట్లుగా సీసీ ఫుటేజ్ ను బట్టి తెలుస్తోంది.. తెలిపారు. తాళం చెవులు ఇవ్వలేదని మేనేజర్ సతీష్‌పై కాల్పుల జరిపారని.. ఒక రౌండ్ సతీష్ శరీరంలోకి.. ఇంకో రౌండ్ షోరూం రూఫ్ లోకి దూసుకెళ్లిందని స్పష్టం చేశారు. సతీష్‌కి ప్రాణాపాయం ఏమీలేదని తెలిపారు.పది బృందాలు ఏర్పాటు చేసి దుండగులు కోసం గాలింపు చేపట్టామని.. దుండగులు మూడు బైకులపై వచ్చినట్లుగా తెలుస్తోందని అవినాశ్ మహంతి తెలిపారు. ఏడుగురే వచ్చారా.. ఇంకెంత మంది ఉన్నారో అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. దుండగులు గతంలో కెపిహెచ్‌బిలో చోరికి పాల్పడిన వారే అని అనుమానిస్తున్నట్లు వెల్లడించారు. పదిన్నరకు షాపు లోపలికి ప్రవేశించిన దొంగలు.. 10.45 కు బయటకి వెళ్ళిపోయారని పేర్కొన్నారు. దొంగలు వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారని.. బంగారు ఆభరణాలు చోరికి గురికాలేదని స్పష్టం చేశారు. దుండగుల వద్ద మూడు తుపాకులు ఉన్నట్లుగా ఖజానా సిబ్బంది చెప్పిన వివరాలను బట్టి తెలుస్తోందని అన్నారు.అయితే ఖజానా జ్యువెలరీ దుకాణంలోకి దుండగులు చొరబడిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఈ సీసీటీవీ ఫుటేజీలను పోలీసులు విడుదల చేశారు. దుండగులందరూ ముఖానికి మాస్కులు ధరించి.. లోపలికి ప్రవేశించారు.

# వినాయక విగ్రహాల స్థాపన-నిమజ్జనం ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశం నిర్వహించిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాబోవు వినాయక చవితి పండుగను పురస్కరించుకుని నగరంలో వినాయక విగ్రహాల ప్రతిష్ట,నిమజ్జనం ఏర్పాట్లపై మంగళవారం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తన కార్యాలయంలో ప్రత్యేక సన్నాహక సమావేశంను నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ సిటీ పోలీసులు, ఎస్.ఐ.స్థాయినుంచి అడిషనల్ సి.పి.వరకు ,అందరితోను కమీషనర్‌గారు ప్రత్యేకంగా సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ విగ్రహాల స్థాపన సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు, నిమజ్జనంవరకు మండప నిర్వాహకులతో ఏలా వ్యవహారించాలి,నిమజ్జనం సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు,పోలీసు బందోబస్తు ఏర్పాట్ల గురించి పూర్తి వివరాలతో అందరికి వివరించారు. గత మూడు సంవత్సరాలుగా మిలాద్ ఉన్ నబీ పండుగకూడా గణేష్ నవరాత్రుల సమయంలోనే వస్తుందని,ఈ సంవత్సరంకూడా అదే సమయంలో రావడంతో అందుకు తీసుకోవల్సిన జాగ్రత్తలపై అందరికి తగిన సూచనలు ఇచ్చారు. ప్రతి సెక్టార్ ఎస్.ఐ.లు,పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ.లు తమ తమ ప్రాంతాల్లోని మండపాల పూర్తి వివరాలను సేకరించి జియో ట్యాగింగ్ చేయాలన్నారు. దీనివల్ల బందోబస్తు నిర్వహణకు,నిమజ్జనం సమయంలో విగ్రహాల కదలికలను తెలుసుకోడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. పోలీస్ స్టేషన్ స్థాయిలో మండప నిర్వాహకులతో తరచుగా సమావేశాలు నిర్వహించి,వారికి కావల్సిన సౌకర్యాలను సమన్వయంతో ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నగర అదనపు కమీషనర్ విక్రమ్‌సింగ్ మాన్,అదనపు సి.పి.(క్రైమ్)పి. విశ్వ ప్రసాద్,నగర ట్రాఫిక్ జాయింట్ సి.పి.డేవిస్ జోయల్,జాయింట్ సి.పి. పరిమళ హానా నూతన్, స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి. కె. అపూర్వరావు,డి.సి.పి. స్మిత్,ఐ.టి. సెల్ కె.పుష్ప,ఇతర అధికారులు,వర్చువల్ తదితరులు పాల్గొన్నారు.

# వియెన్‌ఆర్ విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్‌లో ర్యాగింగ్‌పై అవగాహన









నిజాంపేట్ మేజర్ న్యూస్ :ప్రగతినగర్లోని విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో మంగళవారం ర్యాగింగ్ వ్యతిరేక వారోత్సవ ఆరంభంగా ర్యాగింగ్ వ్యతిరేక దినాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాచుపల్లి పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ అయిన సిఐ సి. సతీశ్ కుమార్, ఎస్ఐ ఎ. హరీశ్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ర్యాగింగ్ అన్నది ఏదో చిన్న విషయం కాదని, అది క్రిమినల్ చట్టపరిధిలోని నేరంగా గుర్తించాలని చెప్పారు. విద్యార్థుల ఉద్యోగాల్లో చేరే ముందే కాక పలు సందర్భాల్లో పోలీస్ వెరిఫికేషన్ పత్రం కోసం సంస్థలు తమని సంప్రదిస్తాయని, ర్యాగింగ్ సంబంధిత కేసుల వలన కూడా మంచి అవకాశాలు చేజారిపోవచ్చని హెచ్చరించారు. కళాశాల సంచాలకులు ఆచార్య డా.బి. చెన్నకేశవరావు మాట్లాడుతూ ర్యాగింగ్ భూతాన్ని సమూలంగా నిర్మూలించడం అవసరమని పిలుపునిస్తూ విద్యార్థులు క్యాంపస్ జీవితాన్ని ఆస్వాదిస్తూ, చక్కగా చదువుకుని ఉద్యోగార్హతకు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకుంటూ ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలను సంపాదించాలన్నారు. కళాశాల ప్రధానాధ్యాపకులు ఆచార్య డా. సి. డి. నాయుడు మాట్లాడుతూ ర్యాగింగ్ పట్ల వ్యతిరేకత అన్నది ఒక దినమో వారమో జరపడం కాక




క్యాంపస్ సంస్కృతిలో భాగమవ్వాలని అభిలషించారు. అసలు ర్యాగింగ్ అన్నది ప్రొఫెషనల్ కళాశాలలో ఉండటమే శోచనీయమని, విదేశీ విశ్వవిద్యాలయాల్లో వివిధ దేశాల విద్యార్థులున్నా సురక్షితంగా భావించినట్టే వియెన్ఆర్ విజెఐఈటితో సహా ప్రతీ కళాశాలలో నూతన విద్యార్థులు భావించేంత సుహృద్భావ వాతావరణాన్ని సమిష్టిగా సృష్టించాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో యాంటీ ర్యాగింగ్ సెల్ కన్వీనర్, ఈఐఈ విభాగానికి చెందిన డా.ఎమ్. శ్రీధర్, కళాశాల సంచాలకులు డా. బి. చెన్నకేశవరావు, కళాశాల ప్రధానాధ్యాపకులు డా.సి.డి. నాయుడు, కళాశాల పరిపాలనాధికారి విశ్రాంత కర్నల్ డి. రవిచంద్రన్, ఈఐఈ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ డా.చక్రవర్తుల కిరణ్, డా.టి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల మంజూరు పారదర్శకంగా జరగాలి

### కాంగ్రెస్ నేత పులిపాటి రాజేశ్ కుమార్




చార్మినార్, మేజర్ న్యూస్: అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించాలని, రేషన్ కార్డుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా సాగాలని అధికార్లను బహదూర్ పురా కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ పులిపాటి రాజేశ్ కుమార్ కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతన్న రేషన్ కార్డుల ప్రక్రియలో భాగంగా ఇంకా చాల దరఖాస్తులు విచారణ కాలేదని హైదరాబాద్ ఇంచార్జి మినిస్టర్ పొన్నం ప్రభాకర్ దృష్టికి తాము విషయం తీసుకెళ్లిన నేపథ్యంలో ఈ విచారణ వేగవంతం చెయ్యాలని పౌర సరఫరాల శాఖ సర్కిల్-3 అధికారులని ఆదేశించారని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో భాగంగా బహదూర్పురా నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో పౌరసరఫరాల శాఖ అధికార్లు విచారణ జరిపారని, దూద్ బౌలి లోని ఉందా బజార్, మహారాజ్ గూంజ్ లలో ఇంటింటా జరిగిన ఈ విచారణను తాను సైతం పర్యవేక్షించానని ఆయన వెల్లడించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు జారీ చెయ్యాలని అలాగే ఈ విచారణ సమయంలో అవితికి తావు లేకుండా ప్రతి లబ్ది ధారులని గుర్తించాలని అధికార్లను పులిపాటి రాజేశ్ కుమార్ కోరారు. ఈ పర్యవేక్షణలో యూత్ కాంగ్రెస్ నాయకులూ కుమారి జ్యోతి శెట్టి, కాంగ్రెస్ నాయకులూ శ్రీకాంత్ బోనాలు, రామకృష్ణ, బారి ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా శ్రీ ఎల్లమ్మ శ్రీ పోచమ్మ దేవస్థానం 3వ వార్షికోత్సవ వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీ, డి పోచంపల్లి బి.చంద్రశేఖర్ రెడ్డి నగర్ లో శ్రీ ఎల్లమ్మ శ్రీ పోచమ్మ దేవస్థానం మూడవ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల పండుగల్లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనల మధ్య అమ్మవారికి హారతి సమర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ డి పోచంపల్లి బి.చంద్రశేఖర్ రెడ్డి నగర్ లోని శ్రీ ఎల్లమ్మ శ్రీ పోచమ్మ దేవస్థానం మూడవ వార్షికోత్సవంలో భాగంగా బోనాల పండుగలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమ్మవార్ల ఆశీస్సులు, దీవెనలు నియోజకవర్గం ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, బుచ్చిరెడ్డి,మాజీ కౌన్సిలర్ సాయి యాదవ్, వీరేశం యాదవ్, కృష్ణ, కృష్ణ, లింగం గౌడ్, ఆనంద్, సాయి, అశోక్, శ్రీను, జనార్దన్, భక్తులు పాల్గొన్నారు.

### మిషన్ మోది రాష్ట్రీయ సంఘ్ ట్రస్ట్ జాతీయ కార్యదర్శిగా నియమితులన డా. ఏ. శ్రీనివాస్‌నుకల్సి సత్కరించిన పలువురు ఆత్మీయులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మిషన్ మోది రాష్ట్రీయ సంఘ్ ట్రస్ట్ జాతీయ కార్యదర్శిగా శంషాబాద్ పట్టణానికి చెందిన డా. అండెకార్ శ్రీనివాస్ నియమితులయిన నేపథ్యంలో పలు రంగాలకు చెందిన పలువురు ఆయననుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాకప్పి ఘనంగా సత్కరించి,శుభకాంక్షలు తెలిపారు. డా. ఎ. శ్రీనివాస్‌నుకల్సి శుభకాంక్షలు తెలిపిన వారిలో డా. లక్ష్య నాయుడు,యోగా ఈవా లాటర్ అరుణ, వంశీ కృష్ణ,డా. సిద్దేశ్వర్, యోగా టీచర్ ప్రశాంతి,యోగా ఇన్‌స్ట్రక్టర్ ప్రసన్నలు ఉన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ డా. ఎ. శ్రీనివాస్ మిషన్ మోది రాష్ట్రీయ సంఘ్ ట్రస్ట్‌కు జాతీయ కార్యదర్శిగా నియమితులు కావడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. డా. ఏ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టే పలు సామాజీక సేవా కార్యక్రమాల్లో తాముసైతం భాగస్వామ్యం అయి,ఆయనకు తమవంతు పూర్తి సహకారం అందజేస్తామన్నారు.

# డ్రగ్స్ మహమ్మారినుంచి విద్యార్థులకు తగిన అవగాహన కల్పించేందుకు ఈగల్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ అవగాహన కార్యక్రమం





సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃఎలైట్ యాక్షన గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్ఫోర్స్మెంట్ (ఈగల్) తెలంగాణ ఆధ్వర్యంలో మంగళవారం బంజారాహిల్స్ రోడ్డు నెం.12 లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ కార్యక్రమంను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా యువకులు డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు వారికి తగిన అవగాహన ,రిహాబిలిటేషన్ కార్యక్రమాలద్వారా యువకులను డ్రగ్స్ బారినుంచి వారిని మంచి మార్గంలోకి తీసుకువచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెక్షన్ కార్యక్రమం ఉదయంనుంచి 10 గంటలనుంచి మధ్యాహ్నం 2. గంటలవరకు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, ఎస్.పి. పి. సీతారామ్, అదనపు ఎస్.పి. పి. కృష్ణమూర్తి,టాస్కఫోర్స్ సి.ఈ.ఓ. శ్రీకాంత్ సిన్హా, ఇంపాక్ట్ ఫౌండేషన్ ఫౌండర్ గంపా నాగేశ్వర్‌రావు, సలహాదారులు శ్రీధర వీరమల్ల, ఈగల్ డి.ఎస్.పి. కె. సైదులు,డి.ఎస్.పి. శంకర్ యాదవ్,ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావులు పాల్గొని తగిన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 600 యాంటీ -డ్రగ్ ఆవేర్‌నెస్ జాకెట్‌లను ఇంపాక్ట్ సంస్థవారు పంపిణీ చేశారు. అంతేగాక 436 ఆవేర్‌నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ విద్యా సంస్థలనుంచి సుమారు 40వేల మంది విద్యార్థులకు తగిన అవగాహన కల్పించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

# విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి









హయత్ నగర్, మేజర్ న్యూస్: విద్యార్థులు తమ దశ నుంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం హయత్ నగర్ లోని సూర్య నగర్ కాలనిలోని నారాయణ ఒలింపియాడ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఇన్వెస్టిట్యూర్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే అంకితభావం, క్రమశిక్షణ పెంపొందించుకోవాలని తద్వారా భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన విద్యార్థి నాయకులతో ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల జీఎం. గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్ర బాబు, చంద్రశేఖర్,,ప్రిన్సిపల్ లావణ్య రెడ్డి, మరియు మానస, ఆర్ అండ్ డి హెడ్స్ శివరంజని, మహేశ్వరి, మీనా , కోఆర్డినేటర్ సుజన్ రాథోడ్, దివ్య , ప్రియాంక సాఫ్టిల్స్ రీజనల్ హెడ్ జోజి రెడ్డి , అకడమిక్ డీన్స్ ,వైస్ ప్రిన్సిపల్స్ , పిఈటిలు, సిబ్బంది, పేరెంట్స్ పాల్గొన్నారు.

## తెలంగాణలో నయా నిజాం సర్కార్ పాలన కొనసాగుతుంది : పి.కిరణ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణలో నయా నిజాం సర్కార్ పాలన కొనసాగుతుం దని బీజేపీ ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పి.కిరణ్ కుమార్ అన్నారు. జూబ్లీహిల్స్ లోని పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద హిందూ సంఘా ల ఆధ్వర్యంలో మంగళవారం తలపెట్టిన కుంకుమార్చన కార్యక్రమానికి వెళ్లకుండా ముందుగానే మల్కాజిగిరిలో బీజేపీ కార్పొరేటర్ లను, ఆ పార్టీ నేతలను పోలీసులు గృహనిర్భంధం చేశారు. బీజేపీ ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పి.కిరణ్ కుమార్ ను నేరేడ్ మెట్ పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ హిందువులు పెద్దమ్మ తల్లి ఆలయానికి వెళితే తప్పేంటి అని ప్రశ్నించా రు. పెద్దమ్మ తల్లి ఆలయాన్ని కూల్చిన దుండ గులను అరెస్ట్ చేయకుండా, కుంకుమార్చన కార్యక్రమానికి వెళ్ళబోతున్న తమను అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని, హిందు వుల మనోభావాలను కించపరుస్తూ, ఇదే విధంగా ఒక వర్గం వారి ఓట్లు కోసం పాకులా డితే రాబోయే రోజులలో కాంగ్రెస్ కు ప్రజలు తగిన రీతిలో గుణపాఠం చెబుతారని , ఆ రోజులు కూడా అతి దగ్గరలోనే ఉన్నాయని జై శ్రీ రాం కిరణ్ కుమార్ హెచ్చరించారు.

## మొదటి త్రైమాసికంలో 51 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేసిన కెప్టెన్ పాలీప్లాస్ట్

captain®

అమీర్ పేట,మేజర్ న్యూస్: కెప్టెన్ పాలీ ప్లాస్ట్ లిమిటెడ్,సూక్ష్మ నీటిపారుదల పరిష్కారాల యొక్క ప్రముఖ తయారీదారు మరియు ఎగుమతిదారులలో ఒకటి, మరియు అభివృద్ధి చెందుతున్న సోలార్ ఈ పి సి విభాగంలో దాని కార్యకలాపాలను వైవిధ్యపరిచింది.2026 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో కంపెనీ దాని ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను నివేదించింది.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ మేము కొత్త ఆర్థిక సంవత్సరాన్ని బలమైన నోట్‌తో ప్రారంభించాము,వ్యూహాత్మక ప్రాధాన్యతలను అధిగమించి,మా వృద్ధి వేగాన్ని కొనసాగించాము.మేము మార్జిన్‌లలో విస్తరణతో పాటు 7% వార్షిక ఆదాయ వృద్ధిని నమోదు చేసాము, దీని ఫలితంగా 51% స్వతంత్ర నికర లాభ వృద్ధి జరిగింది.గుజరాత్‌లో డిజివిసిఎల్ ద్వారా పీఎం కుసుమ పథకం యొక్క కాంపోనెంట్-బి కింద సౌర పంపుల సరఫరా కోసం మా ఎంప్యానెల్‌మెంట్ ఇటీవలి వ్యాపార నవీకరణలో ఒకటి.ఇది సౌర పంపుల విభాగంలో మా ఉనికిని బలపరుస్తుంది మరియు స్థిరమైన, నీటి-సమర్థవంతమైన పరిష్కారాలతో రైతులను శక్తివంతం చేయాలనే మా లక్ష్యానికి మద్దతు ఇస్తుంది.

ఇటీవలి వారెంట్ మార్పిడులు మా మూలధన స్థావరాన్ని మరింత బలోపేతం చేశాయి మరియు నిరంతర పెట్టుబడిదారుల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తాయి.మా క్రెడిట్ రేటింగ్ అప్‌గ్రేడ్ ఆర్థిక క్రమశిక్షణ మరియు బలమైన వ్యాపార ప్రాథమికాలను కూడా నొక్కి చెబుతుంది.బలమైన పైప్‌లైన్, విస్తరిస్తున్న ఉనికి మరియు ఆవిష్కరణ మరియు అమలుపై స్పష్టమైన దృష్టితో,రాబోయే త్రైమాసికాల్లో మేము కొత్త శిఖరాలను అధిరోహించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

## హయత్ నగర్ డిగ్రీ కాలేజీలో ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం





హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో అంతర్జాతీయ యువజన దినోత్సవం అని ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా మేరా యువభారత్ విభాగం, కాలేజీ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు "ఏక్ పేడ్ మాకే నామ్" పై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కాలేజీ ప్రిన్సిపల్ సురేష్ బాబు మాట్లాడుతూ ప్రధాని మోడీ ప్రారంభించిన తల్లి పేరు మీద ఒక మొక్క నాటడం అనే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరం ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగస్వాములై మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. అనంతరం రంగారెడ్డి జిల్లా యువజన అధికారి ఐజయ్య మాట్లాడుతూ యువతతోనే ఏదైనా సాధ్యమవుతుందని, మొక్కలు నాటి పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయ నిర్ణయితలుగా అపర్ణ చతుర్వేది, మల్లేశం వ్యవహరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యాదగిరిరెడ్డి, శారదా దేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు





హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ సాయి శ్రీనివాస బాటిల్స్ కంపెనీలో ఉన్న రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో మంగళవారం టి పి సి సి ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి బోనం సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఉప్పల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లండి



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 250 గజాలు 25వేల ఫించని ఇస్తానన్న హామీ వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని మంగళవారం ఉద్యమకారులు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగను కోరారు. అనుమగల్ హయత్ నగర్ ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్లో ఆయనను కలిసి ఉద్యమకారుల పక్షాన మాట్లాడవలసిందిగా కోరుతూ మెమోరండం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు టి యు ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగె విష్ణువర్ధన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాది రెడ్డి, హయత్ నగర్ మండల ఉద్యమకారుడు బట్టీల రవీందర్, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ అధ్యక్షులు జోర్క రామ్ ముదిరాజ్, ఇతర ఉద్యమకారులు పాల్గొన్నారు

# జలమండలి అధికారులను కలిసిన కార్పొరేటర్





హయత్ నగర్, మేజర్ న్యూస్: జలమండలి అధికారి ఈఎన్సి, డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్, డిఓపి వి ఎల్ ప్రవీణ్ కుమార్ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. జలమండలి ప్రధాన కార్యాలయంలో కలిసినా ఆయన హయత్ నగర్ లోని వీరభద్ర నగర్ కాలనీలో ఇటీవల వర్షాలకు కృంగిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ట్రంక్ లైన్ పనులకు మరమ్మతులు చేయించాలని ఎస్టిమేషన్ తో కూడిన పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జలమాడలి అధికారులు సీజీఎం నాగేంద్ర, జయం మహేందర్ నాయక్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వ దేవత స్వరూపం గోమాత

## తెలంగాణ భాషా సాంస్కృ శాఖ సంచలకుడు డా. మామిడి హరికృష్ణ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 12 : సర్వ దేవతా స్వరూపం గోమాత అని తెలంగాణ భాషా సాంస్క శాఖ సంచలకుడు డా. మామిడి హరికృష్ణ అన్నారు. శ్రీగోమాత గానామృతంవీడియో ఆవిష్కరణ మహోత్సవం సభ శ్రీభారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మామిడి హరికృష్ణ పాల్గొని వీడియో సిడిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోవును రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గోవును ఆరాధించడం సనాతన ధర్మమన్నారు. ఇటీవల కాలంలో గోవును ప్రాణిగా గుర్తించే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గోవు విశిష్టతను ప్రపంచానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. తత్వం చారిటబుల్ ట్రస్ట్, సువర్ణభారతి గోశాల వ్యవస్థాపకులు,

బ్రహ్మశ్రీ పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో నవయుగ గ్రూప్ చైర్మన్ డా. వెంకట కృష్ణ, భారత్ భాషాభూషణ్' 'సరస్వతీ సమ్మాన్ డా. నిట్టల గోపాలకృష్ణ, శంకర విద్యాభారతి గోసంరక్షణ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీడా. కుప్పా శ్రీనివాస ప్రసాద్, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ, లక్ష్మణరేఖ ఫేమ్ బ్రహ్మశ్రీ దోసపాటి గురు రాజారావు, ఆధ్యాత్మికవేత్త డా. యస్.యన్. మంగళంపల్లి సత్యనారాయణ, యుగతులసి ఫౌండేషన్, చైర్మన్ డా. కొలిశెట్టి శివకుమార్, గోమాత సేవా సంస్థ వ్యవస్థాపకులు శెనిశెట్టి రాజమౌళిగుప్త, జమలాపురం రాధాకృష్ణ, మీనాక్షి గ్రూప్ ఆబాలగోపాలం వ్యవస్థాపకులు తనికెళ్ళ సూర్యమీనాక్షి , దర్శనం మాస పత్రిక సంపాదకులు మరుమాముల వెంకటరమణ శర్మ తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు గోమాత గానామృతం గాయనీ , గాయకులు ఆలపించిన భక్తి గీతాలు ఆలరించాయి.

# మునిసిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం పట్టణంలో

## మంచినీటి ఎద్దడి నివారణకు రూ 32. కోట్లు మంజూరు :ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 12 ): మున్సిపాలిటీ నిఅన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం అని పట్టణంలో మంగళవారం అమృత్ 2,0 పథకం కింద వాటర్ ట్యాంకులు, పైపులైన్లు కోసం రూ .32 కోట్ల తో చేపట్టనున్న అభివృద్ధి పనులకు స్థానిక నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం రూ. 600 కోట్లు రూపాయలు తీసుకొచ్చాను అని గుర్తు చేశారు. అదేవిధంగా ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణం కోసంరూ. 189 కోట్లు కల్వకుర్తి అభివృద్ధి కోసం మరో 100 కోట్లు అవసరమైతే మరో 100 కోట్లు తీసుకొస్తానన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పది కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు, అదనంగా మరో రూ. 15 కోట్లు నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేయిస్తానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.తనకు ఎవరిని కించపరచాల్సిన అవసరం లేదని, కల్వకుర్తి అభివృద్ధి తనకు చేతకాకపోతే ఒక లెటర్ రాసి ఇస్తే ఢిల్లీ నుంచి రూ. 50 కోట్లు తీసుకొస్తానని ఆచారి తనపై సవాల్ విసిరారని ఆయన చెప్పారు,ఇటీవల ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర క్యాబినెట్ మొత్తం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రంలో కొనసాగుతున్న భారీ ప్రాజెక్టుల నిర్మాణం తో పాటు, వివిధ అభివృద్ధి పనుల కోసం రాష్ట్రానికి రావాల్సిన విధుల కోసం తిరుగుతున్నారని ఇప్పటికీ కేంద్రం చిల్లి గవ్వ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని ఎమ్మెల్యే ఆరోపించారు. కల్వకుర్తి అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారాకోట్లాది రూపాయలు తీసుకొస్తున్న కనిపించడం లేదా అని ఆచారిని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఇద్దరం కలిసి ఢిల్లీకి వెళ్లి నిధులు తీసుకొచ్చి కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికి ఖర్చు చేద్దామని ఆచారి కి ఎమ్మెల్యే సవాల్ విసిరారు. ఒకరిని కించపరిచే ముందు ఆచారి భాష తీరు మార్చుకోవాలని హితవు పలికారు. పార్టీలకతీతంగా పట్టణంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఘనత తమ పార్టీకి దక్కిందన్నారు. దేనికైనా సహనం పాటించాలని సహనంతోనే పనులు జరుగుతాయని గడిచిన 20 నెలల్లో రాష్ట్రంలో ప్రభుత్వం అనేక అభివృద్ధి ,సంక్షేమ పథకాలు అమలు చేసిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. 765 జాతీయ రహదారిని ఆరు లైన్ల రహదారిగా మార్చేందుకు కేంద్ర మత్రి నితిన్ గట్కరి,రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి తాను విన్నవించడం జరిగిందని, ప్రస్తుతానికి 765 హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారి 4 లైన్ల రహదారిగా మార్చేందుకు కృషి చేయడం జరుగుతుందని మంత్రి చెప్పారన్నారు. ఢిల్లీలో ఉన్నది మీ ప్రభుత్వమే కదా ఆరు లైన్ల రహదారిగా మార్చేందుకు కేంద్ర మంత్రిని ఒప్పించి నిధులు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని, అసత్య ఆరోపణలు మాని కేంద్రం నుంచి పెద్ద మొత్తంలో నిధులు తీసుకొచ్చి అభివృద్ధిలో భాగస్వామి కావాలని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీలో రూ. 25 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు, రూ. 10 కోట్ల అభివృద్ధి పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందని త్వరలో పనులు ప్రారంభిస్తామని, పట్టణ అభివృద్ధికి శక్తి మేరా కృషి చేస్తానని, మన ప్రాంతవాసి ముఖ్యమంత్రి కావడం అదృష్టంగా భావిస్తున్నానని ,సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి నియోజకవర్గానికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు సమావేశంలో పార్టీ నాయకులు టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ,శ్రీపాతి శ్రీనివాసరెడ్డి, యాట నర్సహ, కిషన్ రెడ్డి, నిట్ట నారాయణ, రఘు రాములు,జగన్, వై వెంకటేశ్వర్లు గౌడ్, అనిత విజయ్, మెకానిక్ బాబా, గుర్రం కేశవులు, మానయ్య, దశరథం, గౌస్, రహీం, కరీం, ఖాదర్, శివలింగం వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.



# మొదటి త్రైమాసికంలో 21.17 కోట్ల నికర లాభంలో బంగంగా పేపర్ ఇండస్ట్రీస్

BANGANGA PAPER INDUSTRIES LIMITED

అమీర్ పేట,మేజర్ న్యూస్:విభిన్న శ్రేణి క్రాఫ్ట్ పేపర్ తయారీదారు మరియు సరఫరాదారుల్లో ఒకటైన బంగంగా పేపర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ దాని ఆడిట్ చేయని మొదటి త్రైమాసిక ఆర్థిక సంవత్సర 26 ఫలితాలను ప్రకటించింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ మొదటి త్రైమాసిక ఆర్థిక సంవత్సర 26 (కన్సాలిడేటెడ్) కోసం,మొత్తం ఆదాయం రూ. 21.17 కోట్లుగా నివేదించబడింది, ఏబీటీడా రూ.1.57 కోట్లుగా వచ్చింది.ఏబీటీడా మార్జిన్ 7.42%గా నివేదించబడింది,నికర లాభం రూ.0.65 కోట్లుగా నివేదించబడింది.నికర లాభం మార్జిన్ 3.08%గా మరియు ఈపీఎస్ రూ. 0.05గా నివేదించబడిందన్నారు.మొదటి త్రైమాసికంలో 21.17 కోట్ల మొత్తం ఆదాయంతో ఆర్థిక సంవత్సరం 26కి మంచి ప్రారంభాన్ని నివేదించడం మాకు సంతోషంగా ఉందన్నారు.బంగంగా పేపర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (గతంలో ఇనర్షియా స్టీల్ లిమిటెడ్ అని పిలుస్తారు) వివిధ రకాల క్రాఫ్ట్ పేపర్ల యొక్క ప్రముఖ తయారీదారులు మరియు సరఫరాదారులలో ఒకటి.నాసిక్‌లోని దిండోరిలో ఉన్న ఈ కంపెనీ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ బంగంగా పేపర్ మిల్స్,10,000 చదరపు మీటర్లకు పైగా విస్తరించి ఉన్న అత్యాధునిక సౌకర్యాన్ని నిర్వహిస్తోంది.రోజుకు 100 మెట్రిక్ టన్నులకు పైగా వ్యవస్థాపించిన ఉత్పత్తి సామర్థ్యంతో,ఈ సౌకర్యం వివిధ రకాల జీఎస్ఎమ్ శ్రేణులతో కూడిన ముడతలు పెట్టిన కాగితాలను ఉత్పత్తి చేస్తుంది,వీటిని పేపర్ బ్యాగులు,పేపర్ కోన్‌లు,బోర్డులు మరియు ముడతలు పెట్టిన పెట్టెల తయారీలో మరింతగా ఉపయోగిస్తారు.అదనంగా, ఇది విస్తృత శ్రేణి క్రాఫ్ట్ పేపర్‌ను తయారు చేస్తుంది, ఇది వివిధ జీఎస్ఎమ్ శ్రేణులలో కూడా లభిస్తుందన్నారు.

# రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలి

## మాజీ మేయర్ బొర్రా మహేందర్ గౌడ్



గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 12) ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లు పాడైపోయాయని మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ అన్నారు. గుంతల మయంగా మారిన రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రహదారులన్నీ గుంతల మయం కావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించి దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయించాలని అధికారులకు తెలపడంతో. మంగళవారం కార్పొరేషన్ పరిధిలో నీ ద్వారకా నగర్, బ్యాంక్ కాలనీ, యాదవ మిత్ర కాలనీ, షిర్డీ సాయిబాబా కాలనీ, వికాస్ నగర్ కాలనీ, ప్రశాంత్ నగర్ కాలనీ, సూర్యోదయ కాలనీ, బాలాజీ నగర్ కాలనీ బృందావన కాలని లలో అధికారులతో కలిసి రోడ్లను పరిశీలించామని తెలిపారు. వీలైనంత త్వరలో రోడ్లకు మరమ్మతులు చేయిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శరత్ చంద్ర , డి ఇ..జి. యాదయ్య ,ఏ ఈ..వి. రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 12): చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్లారెడ్డిగూడలో ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం మంగళవారం భక్తులు ఘనంగా జరిపారు. ఉదయం సుప్రభాత సేవ, అభిషేకం, హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈపూజ కార్యక్రమంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్, ఎస్సై శిరీష, వివిధ పార్టీల నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, ముడిమ్యాల సొసైటి వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, సీనియర్ నాయకులు బల్వంత్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ ఉపసర్పంచ్ రాధిక వెంకటేష్, నాయకులు మాధవ్‌రెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కుమార్, శ్రీనివాస్, గ్రామస్తులు, మహిళలు, భక్తులు